# శుభోదయం

ప్రతీ అక్షరం..ప్రజా సమరం......!

WWW.SUBHODAYAMDAILY.COM

అమరావతి,హైదరాబాద్, సంపుటి : 01, సంచిక : 217, పేజీలు : 08, ఎడిటర్ : వి. శ్రీనివాసరావు ( 9491020055) ఆదివారం - 20 - అక్టోబర్ - 2024


బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనాకు

## బిగుస్తున్న ఉచ్చు.. అరెస్ట్ వారెంట్ జారీ

హసీనాపై ఐసీటీకి 60కి పైగా కంప్లయింట్స్

హసీనాను బంగ్లాదేశ్‌కు రప్పించడానికి యూనస్ ప్రభుత్వం అన్ని ప్రయత్నాలు చేస్తుంది




## హమాస్ చీఫ్‌ను మట్టుబెట్టిన ఇజ్రాయెల్

- ఇజ్రాయెల్ దళాలు "చెదుకు దెబ్బ" ఇచ్చాయి
- హమాస్‌కు వ్యతిరేకంగా మిషన్ ఇంకా ముగియలేదు
- "అక్టోబర్ 7 నాటి ఊచకోత మరియు దురాగతాలకు కారణమైన సామూహిక హంతకుడు యాహ్యా సిన్వార్ ఐడిఎఫ్ సైనికులచే చంపబడ్డాడు"




## సెక్షన్ 6ఏ రాజ్యాంగబద్ధమే స్పష్టం చేసిన సుప్రీంకోర్టు

అసోం శరణార్థులకు పౌరసత్వం సరైనదే!

4:1 మెజారిటీతో తీర్పు

ఆ సెక్షన్ దుర్వినియోగమవుతోందని విడిగా జస్టిస్ పార్దివాలా తీర్పు

సుప్రీం తీర్పుపై 'ఆసు' హర్షం






నవంబరు రెండో వారంలో

# ఏపీ బడ్జెట్!

రూ.2.90 లక్షల కోట్ల అంచనాతో

పద్దువరుస సమావేశాలతో ఆర్థికశాఖ బిజీ

'సూపర్ సిక్స్'పై కసరత్తు

అమరావతి: రాష్ట్ర పూర్తి స్థాయి బడ్జెట్‌ను నవంబరు రెండో వారంలో ప్రవేశపెట్టనున్నారు. ఆర్థికశాఖ అధికారులు బడ్జెట్ రూపకల్పనలో తలమునకలై ఉండగా.. శాసనసభ, ఆర్థిక వ్యవహారాలశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ బడ్జెట్ సమావేశాల తేదీలు ఖరారు చేసే పనిలో నిమగ్నమయ్యారు. శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు, ఆర్థిక శాఖ అధికారులతో సంప్రదింపులు జరుపుతున్నారు. ఇప్పటికే రెండు, మూడు తేదీలు ప్రతిపాదనకు వచ్చాయి. రాష్ట్రంలో ఎన్నికల దృష్ట్యా జగన్ ప్రభుత్వం ఫిబ్రవరి నెలలో ఓటాన్ ఎకౌంట్ బడ్జెట్‌ను సమర్పించింది. మొత్తం రూ. 2,86,389 కోట్లకు బడ్జెట్ సమర్పించారు. 2024 ఏప్రిల్ నుంచి జులై 31 వరకు నాలుగు నెలల కాలానికి మొత్తం 40 గ్రాంట్ల కింద రూ. 1,09,052.34 కోట్లకు శాసనసభ ఆమోదం తీసుకున్నారు.

## అండమాన్ సముద్రంలో

# మరో అల్పపీడనం

- నెల్లూరుకు సమీపంలో అల్పపీడనంగా బలహీనం
- రెండ్రోజుల పాటు వర్షాలకు విరామం
- 22 నాటికి వాయుగుండంగా బలపడే అవకాశం.. 20 నుంచి రాష్ట్రంలో ఓ మోస్తరు వర్షాలు కురిసే సూచనలు




విశాఖపట్నం/ అమరావతి/: పశ్చిమ మధ్య, దాన్ని ఆనుకుని ఉన్న నైరుతి బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం గురువారం తెల్లవారు జామున 5.30 గంటలకు చెన్నైకి ఉత్తరంలో నెల్లూరుకి సమీపంలో తీరం దాటింది. 4.30 గంటల సమయంలో గంటకు 14 కిమీ వేగంతో తీరందాటే ప్రక్రియ ప్రారంభమైంది. తీరం దాటిన తర్వాత.. దక్షిణ కోస్తాంధ్ర దానిని ఆనుకుని ఉన్న ఉత్తర కోస్తా తమిళనాడులో కేంద్రీకృతమై తీవ్ర అల్పపీడనంగా బలహీనపడింది. అనంతరం.. ఇది పశ్చిమ వాయువ్య దిశగా కదులుతూ రాత్రి 8 గంటలకు మరింత బలహీనపడి అల్పపీడనంగా మారింది. ఈ వాయుగుండం గడిచేలోపు.. మరో వాయుగుండం దూసుకొస్తోందని విశాఖ తుపాను హెచ్చరికల కేంద్రం వెల్లడించింది. ఉత్తర అండమాన్ సముద్ర ప్రాంతములో అక్టోబరు 20 నాటికి ఉపరితల ఆవర్తనం ఏర్పడనుంది. దీని ప్రభావంతో 22 నాటికి మధ్య బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడి.. క్రమంగా వాయువ్య దిశగా ప్రయాణం చేస్తూ వాయుగుండంగా బలపడనుందని వాతావరణ శాఖ అధికారులు వెల్లడించారు. దీని ప్రభావం ఉత్తరాంధ్ర, ఒడిశా, ప శ్చిమ బెంగాల్‌పై

## నవంబర్ 1 నుంచి రోడ్ల మరమ్మతులు ప్రారంభం




- ప్రస్తుతం 3 ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇచ్చే పథకంపై ఫోకస్
- సంక్రాంతి నాటికి రాష్ట్రంలో ఏ రోడ్డుపైనా గుంతలు కనిపించడానికి వీల్లేదు
- ఆర్అండ్‌బీ పరిధిలోని రహదారుల్లో గుంతలు పూడ్చడానికి రూ.600 కోట్లు ఇచ్చాం
- రోడ్లు వేశాక కూడా పరిస్థితి ఎలా ఉందో డ్రోన్లతో చెక్ చెయ్యబోతున్నాం




## ఈ నెల 23న ఏపీ కేబినెట్ భేటీ..

- కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం
- సూపర్ సిక్స్ పథకంలో భాగంగా ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకంపై కేబినెట్ చర్చ
- మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకం కూడా ప్రారంభించే యోచనలో ప్రభుత్వం
- దేవాదాయ శాఖకు సంబంధించి కూడా పలు కీలక నిర్ణయాలు

# అక్టోబర్ 23న

# తెలంగాణ కేబినెట్ భేటీ

- భేటీలో పలు కీలక అంశాలు చర్చకు వచ్చే అవకాశం
- హైడ్రాకు చట్టబద్ధత, రైతు భరోసా, రుణమాఫీ, అసెంబ్లీ సమావేశాల నిర్వహణ వంటి అంశాలు చర్చ
- సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన సాయంత్రం 4 గంటలకు కేబినెట్ భేటీ
- మున్సిపల్ యాక్ట్ చట్ట సవరణ బిల్లుపై కేబినెట్ లో చర్చించే అవకాశం




హైదరాబాద్: తెలంగాణ కేబినెట్ భేటీకి ముహూర్తం ఫిక్స్ అయింది. ఈనెల 23వ తేదీన సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన మంత్రివర్గం సమావేశం కానుంది. ఈ భేటీలో పలు కీలక అంశాలు చర్చకు వచ్చే అవకాశం ఉంది. హైడ్రాకు చట్టబద్ధత, రైతు భరోసా, రుణమాఫీ, అసెంబ్లీ సమావేశాల నిర్వహణ వంటి అంశాలు చర్చకు రానున్నాయి. సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన సాయంత్రం 4 గంటలకు కేబినెట్ భేటీ జరగనుంది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి గురువారం ప్రకటన జారీ చేశారు. మంత్రివర్గ సమావేశంలో కీలక అంశాలపై చర్చించే అవకాశం ఉంది. హైడ్రాకు చట్టబద్ధతతో పాటు అసెంబ్లీ సమావేశాల నిర్వహణపై చర్చించనున్నారు.




మూసీ విషయంలో

## రోజుకో మాట

"మూసీ అనేది.. కృష్ణానదికి ఉపనది. మూసీ బ్యూటిఫికేషన్ కాదు.. లూటిఫికేషన్.. సీఎం రేవంత్‌రెడ్డిపై విరుచుకుపడిన కేటీఆర్ "మూసీ కోసం చేపట్టిన లక్షన్న కోట్ల కుంభకోణాన్ని అందరూ గమనిస్తున్నారు నల్గొండ ప్రజలను రెచ్చగొట్టేందుకు యత్నిస్తున్నారు"

## దేశాభివృద్ధి, పేదల సాధికారతకు

# కట్టుబడి ఉన్నాం

- ఎన్డీయే సమావేశంలో ప్రధాని మోదీ వెల్లడిహాజరైన చంద్రబాబు, ఇతర నేతలు
- 6 తీర్మానాలకు ఏకగ్రీవ ఆమోదం
- ఎన్డీయే సీఎంల సమావేశంలో ప్రధాని మోదీతో కేంద్రమంత్రులు అమిత్ షా, రాజ్‌నాథ్, నడ్డా, యూపీ, ఏపీ, మహారాష్ట్ర సీఎంలు యోగి, చంద్రబాబు, ఏక్‌నాథ్ శిందే.
- వెనుక వరుసలో ఉపముఖ్యమంత్రులు విజయ్ సిన్హా, సామ్రాట్ చౌదరి, పవన్ కల్యాణ్, అజిత్ పవార్, దేవేంద్ర ఫడణవీస్ తదితరులు




చండీగఢ్: దేశాభివృద్ధిని మరింత ముందుకు తీసుకెళ్లడంతోపాటు పేదల సాధికారతకు ఎన్డీయే కట్టుబడి ఉందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు. ఇందులో భాగంగా ప్రజానుకూల విధానాల దిశగా సుపరిపాలనతో ముందుకు సాగే ప్రయత్నాలు జరగాలని ఆకాంక్షించారు. గురువారం చండీగఢ్‌లో జరిగిన ఎన్డీయే రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ఉప ముఖ్యమంత్రుల



## ఇరాన్‌లో 250 మంది అఫ్గాన్ వలసదారుల ఊచకోత!

దేశంలోకి చొరబడుతుండగా కాల్చివేత

టెహ్రాన్: తమ దేశంలోకి అక్రమంగా చొరబడటానికి ప్రయత్నించిన అఫ్గానిస్థాన్‌కు చెందిన 250 మంది పౌరులను ఇరాన్ సరిహద్దు భద్రతా దళాలు గత వారం హతమార్చాయి. పాకిస్థాన్ నుంచి అక్రమంగా ఇరాన్‌లోకి వీరు ప్రవేశించడానికి ప్రయత్నించగా ఈ ఊచకోత జరిగిందని, దీనిపై తాలిబన్ అధికారులు దృష్టి సారించినట్టు మీడియా కథనాలు వెలువడ్డాయి. ఈ వార్తల్లోని నిజానిజాలను తమ దౌత్య వర్గాలు, ప్రభుత్వ సంస్థలు దర్యాప్తు చేస్తున్నట్టు కాబుల్‌లోని తాలిబన్ ప్రతినిధి హమ్‌దుల్లా ఫిత్రాట్ తెలిపారు. ఈ వార్తలను ఇరాన్ అధ్యక్షుడి ప్రతినిధి హసన్ కజేమి ఖోమి ఖండించారు.




ఢిల్లీ: ఇరాన్ పై ఇజ్రాయెల్ పగతో రగిలిపోతోంది. తనపై జరిగిన దాడికి ప్రతీకారం తీర్చుకోవడానికి సిద్ధమైంది. అదును కోసం వేచి చూస్తోంది. ఈసారి ఇరాన్ పై దాడి చేయడమంటూ జరిగితే.. ఆ దేశం అస్సలు కోలుకోలేకుండా ఉండేలా దెబ్బ తీయాలని పక్కా స్కెచ్ ను రెడీ చేస్తోంది. ఇరాన్ లో ఏఏ ప్రాంతాల్లోని.. ఏఏ స్థావరాలపై అటాక్ చేయాలో ఇప్పటికే ప్లాన్ ను రెడీ చేసింది. చివరి నిమిషంలో ఏమైనా మార్పులు ఉంటే తప్ప ఏమాత్రం వెనక్కు తగ్గడానికి నెతన్యాహూ టీమ్ అస్సలు సిద్ధంగా లేదు. ఇజ్రాయెల్ దళాలు కూడా దాడి చేయడానికి ఉవ్విళ్లూరు తున్నాయి. అన్నీ అనుకూలిస్తే.. అమెరికా అధ్యక్ష ఎన్నికలు జరిగే.. నవంబర్ 5 లోపే అటాక్ చేయాలన్నది ఇజ్రాయెల్ ప్లాన్. అంటే రెండు నుంచి మూడు వారాల లోపే ఇజ్రాయెల్ తన ప్లాన్ ను అమలు చేయబోతోందని అర్థమవుతోంది. మరి ఈ దాడి జరిగితే.. అది మూడో ప్రపంచ యుద్ధానికి దారితీస్తుందా? ఇప్పటికే మిగిలిన దేశాలు దానికి సిద్ధమ వుతున్నాయా? అమెరికాతో పాటు.. ఇతర దేశాలు ఎలాంటి స్టాండ్ తీసుకోబో తున్నా యి? యుద్ధమంటూ జరిగితే.. మన దేశం స్టాండ్ ఏమిటి? ఏ దేశాన్ని సపోర్ట్ చేయబో తోంది? లేక.. తటస్థంగా ఉంటుందా?

## తలుపుల ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన నరసింహుడు...




ఉమ్మడి అనంతపురం జిల్లా బ్యూరో " నరేంద్ర"( శుభోదయం న్యూస్ ): సత్య సాయి కదిరి నియోజకవర్గం తలుపులలో నూతన ఎస్సైగా నరసింహుడు శనివారం స్థానిక తలుపుల పోలీస్ స్టేషన్ నందు బాధ్యతలు స్వీకరించారు.గతంలో ఆయన కదిరి డివిజన్ పరిధిలో పలు మండలాల్లో ఎన్.పి కుంట,గాండ్లపెంట,పని చేసిన అనుభవం ఉందని ఇప్పుడు పట్నం పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తూ తలుపుల కు బదిలీపై వచ్చారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ అసాంఘిక కార్యకలాపాలుకు పాల్పడితే అలాంటి వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు ఎలాంటి సమస్యలు ఉన్న నేరుగా పోలీస్ స్టేషన్ వచ్చి తమను సంప్రదించమన్నారు. చట్ట విరుద్ధంగా కార్యకలాపాలు నిర్వహిస్తే అలాంటి వారిపై ప్రజలు తమకు సమాచారం చేరవేయలని వారి పేర్లు గోప్యంగా ఉంచుతామని తెలిపారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్సకు పోలీస్ సిబ్బంది స్వాగతం పలికారు.

## శిక్షణ మరియు సందర్శన సమావేశం నిర్వహించిన ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం






నంద్యాల, మండల రిపోర్టర్ – మోహన్ (శుభోదయం న్యూస్): కర్నూలు మరియు నంద్యాల జిల్లాల్లో సాగు చేసే పంటల స్థితిగతులపై చర్చించిన ఆచార్య నాగార్జున రంగా విశ్వావిద్యాలయం సిబ్బంది మరియు వ్యవసాయ సిబ్బంది.ఈ సమావేశం నందు సహ పరిశోధనా సంచాలకులు . ఎం. జాన్సన్ మాట్లాడుతుం,ప్రస్తుతం జిల్లాలో కురుస్తున్న వర్షాలకు, తెగుళ్ల వ్యాప్తి అధికంగా ఉంటుందని, అవసరాన్ని బట్టి పంటలను తెగుళ్ల మందులతో పిచికారి చేసుకోవాలని సూచించారు. ముఖ్యంగా అధిక వరాలను నీట మునిగిన మిరప, ప్రత్తి, పొగాకు మొదలగు పంటల్లో నివ్వ ఈ నీటిని తీసివేసి, తెగుళ్ల బారిన పడకుండా ఒక తీటరు నీటికి కార్బెండజిమ్ 1 గ్రా. లేదా కాపర్ ఆక్సీక్లోడ్ 3 ఏ చొప్పున కలుపుకుని పిచికారి చేయాలి అని, మొక్కల మొదళ్ళ తడిచే లంగారి 19-19-19 వైట్రేట్ 10ఏ. లీటరు నీటికి కలిపి మొక్కకు కలిగే నష్టాన్ని కొంతవరకు లేదా పొటాషియం పిచికారి చేసుకుని తగ్గించుకోవచ్చని తెలిపారు.నంద్యాల జిల్లా వ్యవసాయ అధికారి శ్రీ. మురళ కృష్ణ కర్నులు (ఇన్ చార్జి) వారు మాట్లాడుతూ పంటల స్థితిగతులు మరియు పంట నష్టాన్ని గురించిన విషయాలను తెలియజేశారు. తదుపరి వీధ పంటల శాస్త్రవేత్తలు మరియు కేవీకే, ఏరువాక కేంద్రం కర్నులు శాస్త్రవేత్తలు మాట్లాడుతూ పంటల వారీగా ఏయే దశల్లో ఏయే పురుగుల మరియు తెగుళ్ల వస్తాయా, లక్షణాలు మరియు నివారణ చర్యలు తెలియజేశారు.అంతే గాకుండా ప్రస్తుతం కురుస్తున్నా వర్షాల వలన ఆశించే తెగుళ్లను అంచనా వేస్తూ వాటి నివారణ చర్యలను విపులంగా చర్చించారు.ఈ సమావేశంలో రెండు జిల్లుల్లోని విద్యవసాయ సహసంచాలకులు మరియు పరిశోధనా, విస్తరణ డివిజన్ల శాస్త్ర వేత్తలు పాల్గొన్నారు.

## ప్రోటీన్లు, కార్బోహైడ్రేట్లు, క్యాల్షియం, ఐరన్ సమృద్ధిగా ఉండే మునగాకును తినే ఆహారంలో చేర్చుకోవాలి

ఎన్ వి ఎస్ పార్వతి (సెక్టార్ సూపర్వైజర్)





ప్రకాశం జిల్లా బ్యూరో – చంద్ర (శుభోదయం న్యూస్): 300 రకాల వ్యాధులను దూరం చేసే మునగాకు ను తినే ఆహారంలో ప్రతి ఒక్కరు చేర్చుకోవాలని సెక్టార్ సూపర్వైజర్ ఎంవిఎస్ పార్వతి అన్నారు. శనివారం కనిగిరి నియోజకవర్గం పామూరు మండలం వగ్గంపల్లి ఎస్టి అంగన్వాడి కేంద్రం నందు ఆమె ఆధ్వర్యంలో మునగాకు వినియోగంపై తల్లులు, గర్భిణీలు, బాలింతలు, గ్రామస్తులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. మునగాకుతో తయారుచేసిన అనేక రకాల వంటకాలను ప్రదర్శించి అవి తినడం ద్వారా జరిగే మంచిని ఆమె వివరించారు. ముఖ్యంగా ప్రాణాంతకమైన క్యాన్సర్ ను అరికట్టే శక్తి మునగాకు లో ఉందని ఆమె సూచించారు. పాలిచ్చే తల్లులకు మునగాకు కూర పెడితే పాలు పెరుగుతాయని, మునగాకు రసాన్ని పాలలో కలిపి పిల్లలకి ఇస్తే వారి ఎముకలు బలంగా దృఢంగా తయారవుతాయని అన్నారు. వీటిలో ప్రోటీన్లు, కార్బోహైడ్రేట్లు, క్యాల్షియం, ఐరన్ సూక్ష్మ పోషకాలు అధికంగా లభిస్తాయన్నారు. ఇన్ని లాభాలు కలిగిన మునగ చెట్టును మీ పెరటిలో పెంచుకోవాలని అలాగే మునగాకును విరివిగా వంటల్లో వినియోగించాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎం ఎల్ హెచ్ పి కె మౌనిక, అంగన్వాడి కార్యకర్తలు దేవిశ్రీ, రామాంజమ్మ, మరియమ్మ, ఈశ్వరమ్మ, సుశీలమ్మ పలువురు తల్లులు గర్భిణీ స్త్రీలు బాలింతలు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఒంగోలు నగర మాస్టర్ ప్లాన్ అమలు జరపడమే....

### భారీ వర్షాల ముంపునకు మోక్షం ఒంగోలు సిటిజన్ అసోసియేషన్ అధ్యక్షుడు కొల్లా మధు



ఒంగోలు, (శుభోదయం న్యూస్): ఒంగోలు మున్సిపాలిటీగా ఏర్పడి 136 సంవత్సరాలు గడుస్తున్నా అలాగే గత 18 సంవత్సరాల ముందు ఒంగోలు నగర పాలక సంస్థగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. ఒంగోలు నగర పాలక సంస్థ కు ఉండాల్సిన మౌలికమైన అభివృద్ధి లేకపోవడం చాల విచారకరం. ఇతర జిల్లాల్లో నగర పాలక సంస్థలో జరిగిన అభివృద్ధి 30 శాతం కూడ ఒంగోలు నగరంలో జరగలేదు. గతంలో నాలుగు సార్లు నగరంలో రోడ్డు మాస్టర్ ప్లాన్ రూపొందించారు ఇప్పుడు కొత్తగా మరల ఇరవై సంవత్సరాలు కోసం అనుగుణంగా మరల రూపొందించడం జరిగింది. మాస్టర్ ఫ్లాన్ ఎందుకు రూపొందిస్తారు రాబోయే 20 సంవత్సరాల కాలంకి నగర జనాభా పెరుగుతారు కాబట్టి దానికి అనుగుణంగా ఎలాంటి కార్యక్రమాలు చేస్తే నగరం అభివృద్ధి చేయడానికి ఫ్లాన్ తయారు చేయడం జరుగుతుంది. కానీ ఎంత వరకు మనం దానిని ఎంత శాతం అమలు పరిచాం అన్నది మాస్టర్ ఫ్లాన్ ఉద్దేశ్యం కానీ ఇప్పటి వరకు నాలుగు సార్లు రూపొందించారు. నగర కార్పొరేషన్ జనాభా షుమారు 3.5 లక్షల మంది ఓటర్లు మాత్రం 2.50 లక్షల మంది. ఒంగోలు నగరంలో ఆక్రమణలు తొలిగించి కొత్త అందాలతో మరియు ఆరోగ్యం తో పాటు ట్రాఫిక్ సమస్యల నుంచి నగర ప్రజలకు సౌకర్యాలు కల్పించడం ఏంతైనా అవసరం. ఈ పదిహేను సంవత్సరాలల్లో మూడు సార్లు నగరం మునిగింది కారణం ఈ పదిహేను సంవత్సరాల కాలంలో నగరంలో నిర్మాణాలు భారీగా జరిగింది అందుకు సంతోషం వ్యక్తం చేద్దాం కానీ ఎక్కడ కూడ టౌన్ ప్లానింగ్ వారు అనుమతి ఇచ్చిన విధంగా కాకుండా రోడ్డు లు ఆక్రమించి ఎలా బడితే అలాగా నిర్మాణం చేయడం జరిగింది ఎక్కడ కూడ ,రోడ్డులు అన్ని వంకర టింకరలు గ కనబడుతుంది. కాల్వలు నిర్మాణం చేసినప్పుడు తెలుస్తోంది నగర పాలక సంస్థ మరియు టౌన్ ప్లానింగ్ పర్యవేక్షణ తరువుగా లేకపోవడంతో పాటు తీవ్రంగా అవినీతి, కార్పొరేటర్లు రాజకీయ నాయకుల జోక్యం తో పాటు అవినీతి నగరంలో నిర్మాణాలు జరిగింది జరుగుతుంది.దీనికి ఉదాహరణ మంగమూరు డొంక రోడ్డు 120 అడుగులు రోడ్డు ఉండాలి కొన్ని చోట్ల 40 నుంచి 60 అడుగులు మాత్రమే ఉన్నాయి ఈమధ్య మధ్య తారురోడ్డు వేశారు 26 అడుగులు మాత్రమే. దానికి కారణం ఎంతో ఆక్రమణలు జరిగితే నగరం మునగడానికి రాజకీయ పార్టీల కారణం కాదా. ఒంగోలు పట్టణంలో గతంలో చాల చోట్ల రోడ్లు అభివృద్ధి కార్యక్రమాలు సుందరీకరణ చేపట్టారు. అయితే ఎక్కడా పూర్తిగా ఆక్రమణలు తొలగించకుండ కొన్ని చోట్ల డిజిటల్ లైటింగ్ , వెడల్పు అయిన రోడ్లు అందంగా చిన్న డివైడర్ వేసి మధ్యలో గ్రీనరీ సెంటర్స్ లో అందమైన డిజిటల్ లైటింగ్ వరకు పరిమితం అయింది. చాల సెంటర్స్ లో వర్షం వచ్చినప్పుడు రోడ్డులు మునిగి పోతున్నాయి కారణం జనం పెరిగే కొద్ది దానికి అనుగుణంగా కాల్వలు సైజులు ఉండడం లేదు. కోట్ల రూపాయల తో పోతురాజు కాల్వ ఆధునికీకరణ పనులు నిర్మాణం ఆగిపోయింది. రెండు వైపుల రోడ్డు వేయడానికి ఆక్రమణలు తొలిగించకుండ ఎలా సాధ్యం అవుతుంది వాన నీళ్ళు ఎలా వెళ్లిపోతాయి పోతురాజు కాల్వలోకి. నగరం అభివృద్ధి అయ్యే కొద్ది జనాభా ,వ్యాపారాలు , విద్యా సంస్థలు ,మాల్స్ ,మల్టీప్లెక్స్ లు , స్టార్ హోటల్స్ , చిన్న పెద్ద వాహనాలు రోజు రోజుకు వేలాది స్కూటర్స్ ,కార్లు ,ఓల్వా బస్సులు , మల్టీ ఫ్లెక్స్ లు , ఆర్.టి.సి బస్సులు , సరుకుల రవాణా వాహనాలు , టిప్పర్ లు ,నీటితో పాటు చిరు వ్యాపారం చేసుకొనే తోపుడు బళ్ళు, వేలాది ఆటోలు, వందల కొద్ది ప్రైవేట్ బస్సులు ,ఆసుపత్రుల అంబులెన్స్ లు ఇన్ని ఒంగోలు నగరంలో ఉంటే ఇప్పుడు ఉన్న రోడ్డులు గతంలో 10 నుంచి 15 సంవత్సరాలు ముందు వరకు సరిపడేవి.కానీ ఇప్పుడు నగరంలో చాల మార్పులు వచ్చాయి దానికి అనుగుణంగా వెడల్పుగా రోడ్డు లు, కాల్వలు లేకపోవడం చాల విచార కరం . ప్రైవేట్ ,ప్రభుత్వ స్కూల్ ,కాలేజీలు ,ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు వేలాది మంది రోజు ఉదయం సాయంత్రం ట్రాఫిక్ సమస్యలతో ఎన్నో ఇబ్బందులు, వర్షాలు కురుస్తున్నాయి. ఉదయం సాయంత్రం పూట ఇరుకైన రోడ్లు , ఆటోలు , బస్సులు , మోటార్ బైక్ లు వర్షంలో తడుస్తూ మునిగి ఎక్కడ నిలబడానికి వీలు ఉండదు వాళ్ళ కష్టాలు చెప్పలేని పరిస్థితి. గత సంవత్సరం నగర పాలక సంస్థ సమావేశంలో మాస్టర్ ప్లాన్ రూపొందించిన టౌన్ ప్లానింగ్ విభాగం వారు సమావేశంలో ప్రవేశపెట్టిన సందర్భంగా కొంత మంది కార్పోరేటర్లు వ్యతిరేకించడంతో జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకొని దానిని ఆపడం జరిగింది అప్పట్లో పత్రికలలో వార్తలు వచ్చాయి. కారణం గతంలో రూపొందించిన మాస్టర్ ప్లాన్ రోడ్డులు కొలతలు కుదించడం వలన రాజకీయ జోక్యం చేసుకోవడం వలన ఆగిపోయింది అని నగర ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.ఈ పది సంవత్సరాలల్లో మూడు సార్లు మునిగింది ఇప్పటికైనా ఉన్నతాధికారులు మాస్టర్ ప్లాన్ అమలు పరిచే విధంగా చూడాలని నగర ప్రజలు కోరుతున్నారు. త్వరలో ఈ అంశంపై నగర ప్రముఖులు తో రౌండ్ టెబుల

## చాపిరేవుల గ్రామం జడ్పీహెచ్ఎస్ స్కూల్ లో వాక్ ఫర్ ఫ్రీడమ్ నిశ్శబ్ద నడక కార్యక్రమం




నంద్యాల, మండల రిపోర్టర్ – మోహన్ (శుభోదయం న్యూస్): మండల పరిధి చాపిరేవుల గ్రామంలో స్థానిక స్వచ్ఛంద సేవా సంస్థ మదర్ సొసైటీ ఆధ్వర్యంలో మానవ ఆక్రమరవాణా పై నిశ్శబ్ద ర్యాలీ నిర్వహించడము జరిగినదని మదర్ సొసైటీ సంస్థ ఫౌండర్ అండ్ సీఈవో మేడిద రామారావు తెలిపారు. ఇందులో ముఖ్య అతిథి ఇన్స్పెక్టర్ ఆఫ్ రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ సీఐ ఈ .నాగభూషణం మాట్లాడుతూ మానవ క్రమ రవాణా లేని సమాజాన్ని మనం అందరూ చూడాలనుకుంటున్నాం అందరికీ అవగాహన కల్పిస్తూ అలా జరగకుండా ప్రతి ఒక్కరూ బాధ్యత వహిస్తారని ఉమెన్ ట్రాఫి కింగ్ కు గురైన వారు హెల్ప్ లైన్ నెంబర్లను తెలియజేస్తూ 1098..181 ప్రజలు అప్రమత్తంగా ఉండి తనను తాను రక్షించుకోవాలని ప్రతి విషయంలో అవగాహన కలిగి ఉండాలని ఈ నిశ్శబ్ద నడక ద్వారా మీకు తెలియజేస్తున్నాం అని తెలిపారు.ఈ బహుత్తర కార్యక్రమానికి అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ డి జనార్దన్ రెడ్డి , రైల్వే కానిస్టేబుల్ పి.నాగరాజు, జడ్పీహెచ్ఎస్ స్కూల్ హెడ్మాస్టర్ శ్రీనివాసులు,వరల్డ్ విజన్ ప్రాజెక్టు ఆఫీసర్ తిరుపతి రావు. కోఆర్డినేటర్ నాగేశ్వరరావు మాట్లాడుతూ ఇది స్వాతంత్రం కోసం మేము నడిచే నడక న్యాయం మరియు మానవ గౌరవం కోసం నడిచే నడక ఆశా మరియు పునరుద్ధరణ కోసం నడిచే నడక ప్రతి అడుగులో బానిసత్వాన్ని నిర్మూలిస్తాం బానిసత్వం లేని ప్రపంచం సాధ్యమే మానవ అక్రమ రవాణా జీవితాలను నాశనం చేస్తున్న స్వేచ్ఛకు అంతిమ గెలుపు ఉంటుందని పేర్కొన్నారు.మాకు తెలుసు ప్రతి ఒక్క అడుగులో అనేకమందిని చేరుకోవడం మేము చూస్తాం ప్రతి ఒక్క అడుగులో అనేకమంది బాధితులు రక్షింపబడటం మేము చూస్తాం. ప్రతి ఒక్క అడుగులో మేము మరిన్ని ప్రాణాలు పునరుద్ధరించడానికి చూస్తాం బానిసత్వం ఇప్పటికీ ఉంది కానీ మేము దాన్ని ప్రతి చోటా మరి ఎప్పటికీ రద్దు చేస్తాం ప్రస్తుతం 21 శతాబ్దంలో కూడా బానిసత్వం ఇంకా ఉంది కానీ వ్యక్తులు వస్తువులుగా కొనబడుతున్నారు మరియు విక్రయించబడుతున్నారు ఇంటర్నేషనల్ లేబర్ ఆర్గనైజేషన్ 2024 ప్రకారం ప్రపంచవ్యాప్తంగా 49.6 మిలియన్ల మంది ప్రజల అవయవాల దోపిడి లైంగిక శ్రమ బలవంతపు వివాహాలు మరియు గృహ ధాన్యంతో సహా వివిధ రకాల ఆధునిక బానిసత్వంలో చిక్కుకొని ఉన్నారు. అంటే ప్రపంచ వ్యాప్తంగా ప్రతి 150 మందిలో ఒక్కరు బానిసలుగా ఉన్నారు . బాలికలు ప్రధానంగా లైంగిక దోపిడీకి మహిళలు బాలికలు చిన్నారులే బలే అవుతున్నారు అబ్బాయిలు బలవంతపు శ్రమ కొరకు వాడబడుతున్నారు.

## రాళ్లపాడు రిజర్వాయర్ ను సందర్శించిన కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు



లింగసముద్రం, మండల్ రిపోర్టర్ – సురేష్ (శుభోదయం న్యూస్): లింగసముద్రం మండలంలో గల రాళ్లపాడు ప్రాజెక్ట్ ను శనివారం ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు సందర్శించారు. అధికారులు ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రాజెక్టు పూర్తి సామర్థ్యం 20 అడుగులు కాగా ప్రస్తుతం ప్రాజెక్ట్ నీటిమట్టం సుమారు 15 అడుగుల నీరు చేరిందని ఎమ్మెల్యేకి వివరించారు. అధికారులతో ఎమ్మెల్యే మాట్లాడుతూ సోమశిల ప్రాజెక్టు నుంచి ఉత్తర కాలువ ద్వారా ఎంత మేర నీరు ప్రాజెక్టులోకి చేరుతుందని అడిగి తెలుసుకున్నారు. భారీ వర్షాల నేపథ్యంలో రాళ్లపాడు ప్రాజెక్టు పూర్తి సామర్థ్యం మేరకు నీరు చేరిన తర్వాత గేట్లు తెరిచి నీరు క్రింది వైపుకు విడుదల చేయు సందర్భంలో మన్నేరు పరివాహక ప్రాంత గ్రామ ప్రజలను అప్రమత్తం చేయాలని అధికారులకు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో రాళ్లపాడు ప్రాజెక్టు అధికారులు మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ప్రతి గ్రామం.. అభివృద్ధి పథం



రెంటచింతల, మండల రిపోర్టర్– పల్చూరి శ్రీనివాసరావు (శుభోదయం న్యూస్): కూటమి ప్రభుత్వ హయాంలో ప్రతి గ్రామం అభివృద్ధి పథంలో పయనిస్తుందని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి అన్నారు. శనివారం మండలంలోని రెంటచింతల, పాల్వాయి గేట్ గ్రామాల్లో పల్లె పండుగ కార్యక్రమాన్ని నాయకులు, కార్యకర్తలు నడుమ అట్టహాసంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రెంటచింతలలో రూ. 50 లక్షల వ్యయంతో 8వ వార్డు, సుబ్బన్న తోట, బస్టాండ్ సమీపంలోని రెండు దేవాలయాల నడుమ రహదారులకు, పాల్వాయి గేట్ లో రూ.10 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులకు ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డి భూమి పూజ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి కోసం ప్రభుత్వం పల్లె పండుగ కార్యక్రమాన్ని నిర్వహిస్తోందన్నారు. గ్రామాల్లో త్రాగునీరు, విద్యుత్తు, రహదారులు, డ్రైనేజీ వంటి మౌలిక సదుపాయాల కల్పన కోసం రాష్ట్ర ప్రభుత్వం పల్లెలకు పూర్వ వైభవం తెచ్చేందుకు పల్లె పండుగ వారోత్సవాలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన 15వ ఆర్థిక సంఘం నిధులు, ఉపాధి హామీ పనులను అనుసంధానం చేసి అభివృద్ధి పనులను వేగవంతం చేస్తామన్నారు. వేల లక్షల కోట్ల అప్పు చేసిన ఘనత జగన్మోహన్ రెడ్డిది అయితే ప్రతి గ్రామాభివృద్ధికి నిధులు విడుదల చేసిన ఘనత చంద్రబాబుది అని అన్నారు. గత ప్రభుత్వ నిరంకుశ పాలనలో నిధులన్నీ పక్కదారి పట్టాయన్నారు. పల్లెలు అభివృద్ధికి కేటాయించిన నిధులు దారి మళ్ళించారన్నారు.దీంతో వ్యవస్థలు, పంచాయితీలు నిర్వీర్యమయ్యాయన్నారు. కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పల్లెల అభివృద్ధికి శ్రీకారం చుట్టిందన్నారు.సీసీ రోడ్లతో నియోజకవర్గం లోని గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తామన్నారు.గత వైకాపా పాలనలో గ్రామాభివృద్ధి కుంటుపడిందని కూటమి ప్రభుత్వ హాయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు ప్రతి గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్ది అభివృద్ధికి బాటలు వేస్తామన్నారు. ఆయా కార్యక్రమాల్లో ఎమ్మెల్యే వెంట టీడీపీ మండల అధ్యక్షుడు అబ్బిరెడ్డి, రాజారెడ్డి, బోడపాటి రామకృష్ణ, సుమంత్ రెడ్డి, ఏచూరి వెంకట సైదయ్య, నాళం బాబు, ఆకుల నరసింహారావు, సీనియర్ నేత దండే శివయ్య తదితర టీడీపీ నేతలు పాల్గొన్నారు.

## ప్రజల సమస్యలు తీర్చడానికి పల్లె పండుగ కార్యక్రమం

టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఫిరోజ్



నంద్యాల, మండల రిపోర్టర్ – మోహన్ (శుభోదయం న్యూస్): నంద్యాల మండలం పరిధిలోని మిట్నాల, గుంతనాల గ్రామాలలో పలు అభివృద్ధి పనులకు భూమి పూజ చేసిన నంద్యాల టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్.నంద్యాల మండలం మిట్నాల, గుంతనాల గ్రామంలో జరిగిన పల్లెపండగ కార్యక్రమంలో అధికారులు,కూటమి నేతలతో కలసి పాల్గొన్న నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్. ఈసందర్భంగా ముందుగా మిట్నాల గ్రామంలో రూ.12 లక్షల ఉపాధి హామీ నిధులతో గ్రామంలో సీసీ రోడ్ల ,డ్రైనేజీ నిర్మాణ పనులకు భూమి పూజ నిర్వహించి శంకుస్థాపన



చేశారు.అనంతరం గుంతనాల గ్రామంలో రూ.12 లక్షల ఉపాధి హామీ నిధులతో గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు.. అలాగే గ్రామ ప్రజల నుండి అర్జీలను స్వీకరించి వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు, ఈ సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా పండగ వాతావరణంలో పల్లె పండగ కార్యక్రమం ఎంతో ఘనంగా జరుగుతుందని నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ అన్నారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ ఆదేశాలతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని అన్నారు. ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ నంద్యాల నియోజకవర్గ అభివృద్ధికి అన్నివిధాలుగా కృషి చేస్తానని కూటమి ప్రభుత్వం వచ్చిన 4 నెలల్లోనే రూ.4,500 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టామని, రాష్ట్రవ్యాప్తంగా 3 వేల కిలోమీటర్ల సిమెంట్ రహదారులు ప్రారంభించామని తెలిపారు.ఈకార్యక్రమంలో ఎంపీడీవో, ఈఓఆర్డి, ఏఈ శంకర్, టిడిపి నంద్యాల మండలం కన్వీనర్ మునగాల విశ్వనాథ్ రెడ్డి, మిట్నాల గ్రామ టిడిపి నాయకులు, టిడిపి నంద్యాల జిల్లా లీగల్ సెల్ అధ్యక్షులు శీలం రాజేశ్వర్ రెడ్డి, శీలం నాగ సుబ్బారెడ్డి, మహేశ్వర్ రెడ్డి, చిలుకూరి రవి చౌదరి, ప్రదీప్ రెడ్డి, కేదార్ రెడ్డి, బాలసుబ్బారెడ్డి, విశ్వనాథ్ రెడ్డి, శేఖర్ రెడ్డి, గుంతనాల గ్రామ టిడిపి నాయకులు రామసుబ్బయ్య, కాశన్న, నాగేశ్వరరావు, ఆనంద్, సర్పంచ్ మరియు అధికారులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పి.డి.ఎస్.యు అర్థ శతాబ్ద సభలను జయప్రదం చేయండి.



నంద్యాల జిల్లా,నంద్యాల మండల రిపోర్టర్ మోహన్(శుభోదయం న్యూస్): ప్రగతిశీలప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ఏర్పడి 50 సంవత్సరాల అవుతున్న సందర్భంగా అక్టోబర్ నెల 24వ తేదీన ఉస్మానియా యూనివర్సిటీలో,నవంబర్ 5న విజయవాడలో సభలు నిర్వహిస్తున్నామని పిడిఎస్ యూ నాయకులు తెలిపారు.శాస్త్రీయ విద్యాసాధనకై సమసమాజ స్థాపనకై ఏర్పడిన ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం తన 50 వసంతాల సభ తెలంగాణలోని ఉస్మానియా యూనివర్సిటీలోని ఠాగూర్ ఆడిటోరియంలో నవంబర్ 5న విజయవాడలోని మాకినేని బసవ పున్నయ్య కేంద్రంలో జరిగే సభలను జయప్రదం చేయాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం(పీ డీ ఎస్ యూ)నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి రాంబాబు పిలుపునిచ్చారు.సభకు సంబంధించిన వాల్ పోస్టర్లు ఈరోజు విడుదల చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో అందరికీ సమాన విద్యా అందాలని విద్యార్థి హక్కులకై అందరు పోరాడాలని సమ సమాజ స్థాపనకై ఉద్యమించాలని ఆనాడు 1974లో ఉస్మానియా యూనివర్సిటీలో పురుడు పోసుకున్న ఈ పి.డి.ఎస్.యు తక్కువ కాలంలోనే దేశవ్యాప్తంగా ఆవిర్భవించి విద్యార్థి సమస్యలపై గొంతెత్తి పోరాడినని తెలిపారు. ఈ సంవత్సరం అక్టోబర్ 12 కు మా పి.డి.ఎస్.యు ఏర్పడి 50 సంవత్సరాల అవుతున్న సందర్భంగా పి.డి.ఎస్.యు కు పునాది గా ఉన్న ఉస్మానియా యూనివర్సిటీ ఠాగూరు ఆడిటోరియంలో ఈనెల 24వ తేదీన వేలాదిమంది విద్యార్థులతో భారీ సభ నిర్వహించబడుతుందని ఈ సభకు విద్యార్థులు మేధావులు హాజరు అయ్యి సభను జయప్రదం చేయాలని కోరుతున్నాం.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలపై విద్యార్థులు ముందుకు వచ్చి పోరాడాలని తెలిపారు విద్యా ప్రవేటికరణ కాషాయకరణకు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జాతీయ విద్యా విధానం రద్దు చేయాలని డిమాండ్ చేశారు రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే తల్లికి వందనం అమలు చేయాలని డిమాండ్ చేశారు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నటువంటి ప్రభుత్వం జూనియర్ డిగ్రీ కళాశాలలో ఖాళీగా ఉన్న లెక్చరర్ పోస్టులు భర్తీ చేయాలని కోరారు జీవో నెంబర్ 77ను రద్దు చేసి ఫీజ్ రియంబర్స్మెంట్ పథకాన్ని తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు చంటి, బాలు,దస్తగిరి,మహేంద్ర పాల్గొన్నారు.

## కార్యకర్తల కష్టం ఎన్నటికీ మరువను: ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డి



రెంటచింతల, మండల రిపోర్టర్-పల్చూరి శ్రీనివాసరావు (శుభోదయం న్యూస్): తన గెలుపు కోసం పాటుపడిన కూటమి కార్యకర్తల కృషిని తాను ఎప్పటికీ మరచిపోనని మాచర్ల నియోజకవర్గం ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి అన్నారు. శనివారం పల్లె పండుగ కార్యక్రమానికి రెంటచింతల విచ్చేసిన ఆయనకు కూటమి నేతలు, కార్యకర్తలు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అప్పట్లో టీడీపీ సీనియర్ నేత దండే శివయ్య ఎమ్మెల్యే గెలుపును కాంక్షిస్తూ ఆంజనేయ స్వామి విగ్రహానికి 111 టెంకాయలు కొట్టిస్తానని మొక్కుబడి చేయగా అందుకు అనుగుణంగా నేడు గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే చే మాన్యంలోని ఆంజనేయస్వామి ఆలయంలో టెంకాయ కొట్టించి మొక్కు చెల్లించారు. తనపై చూపిన అభిమానానికి ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డి ఆనంద భరితుడై వీరాభిమాని శివయ్యను ఈ సందర్భంగా అభినందించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కార్యకర్తలకు ఏ ఇబ్బంది వచ్చినా తాను అండగా ఉంటానని చెప్పారు. తనపై చూపుతున్న అభిమానానికి సర్వదా కృతజ్ఞుడనని పేర్కొన్నారు.

## ఆంధ్రప్రదేశ్‌కు మహిళలే సారథులు: ప్రత్తిపాటి..
## చిలకలూరిపేటలో మెప్మా బజార్ ప్రారంభించిన ప్రత్తిపాటి



చిలకలూరిపేట, పాలపర్తి శ్రీనివాసరావు (శుభోదయం విలేకరి) అక్టోబర్ 19: ముఖ్యమంత్రి కలలు గంటున్న పేదరికం లేని ఆంధ్రప్రదేశ్‌ను సాధించుకోవడంలో మహిళలే తొలిమెట్టు, వాళ్లే మార్పు సారథులు అన్నారు ప్రత్తిపాటి పుల్లారావు. అందుకే మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీల్లో భాగంగా రాష్ట్రంలోని మహిళల అభ్యున్నతి కోసం కూటమి ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతోందన్నారు. పీ-4 మోడల్ ద్వారా మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు కృషి చేస్తున్నారన్నారు. చిలకలూరిపేట ఎన్ఆర్‌టీ సెంటర్‌లో మెప్మా బజార్‌ను శనివారం ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు ప్రారంభించారు. అనంతరం మెప్మా బజార్‌లో ఏర్పాటు చేసిన స్టాళ్లను సందర్శించి మహిళలతో మాట్లాడారు. ఈ బజార్‌లో స్టాళ్ల ఏర్పాటుకు బ్యాంకుల నుంచి వీరికి రుణాలు అందజేస్తున్నారు. అల్పాహారం, కిరణా, డెయిరీ ఉత్పత్తులు, కూరగాయలు, వివిధ రకాల ఆహార పదార్థాలు, పచ్చళ్లు, దుస్తులు, రెడీమేడ్ ఆభరణాలు, చేతివృత్తులకు సంబంధించిన పరికరాలు తదితరాలు ఇక్కడ అమ్ముకోవచ్చు. ఈ సందర్భంగా మాట్లాడిన స్వయం సహాయక సంఘాలకు బ్యాంకుల ద్వారా రుణాలు మంజూరు చేయడమే కాక వారు ఆర్థికంగా ముందడుగు వేసేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు చేపడుతోందన్నారు. అందుకోసమే స్వయం సహాయక బృందాలకు వడ్డీ లేని రుణాల పరిమితిని రూ. 3లక్షల నుంచి రూ.10 లక్ష ల వరకు పెంచుతామని కూటమి ఉమ్మడి మానిఫెస్టోలోనే హామీ ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. అందులో భాగంగానే ప్రస్తుత అవసరాలకు అనుగుణంగా మెప్మా బజార్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. గతంలో తెదేపా ప్రభుత్వ హయాంలో ఈ బజార్లను పెద్దఎత్తున ఏర్పాటు చేయించామన్నారు. డ్వాక్రా మహిళలు తయారు చేసే ఉత్పత్తులకు ఒకే పేరు, ఒకే లోగోతో బ్రాండింగ్ తీసుకొచ్చి మార్కెటింగ్ చేసేలా చూడాలన్నది ఈ బజార్ల లక్ష్యం అన్నారు. కానీ వైకాపా వచ్చాక అన్నింటినీ మూసివేయించిందని అన్నారు. కూటమి ప్రభుత్వం రాకతో మళ్లీ పునరుద్ధరిస్తున్నామన్నారు.

## అమరావతి పనుల పునఃప్రారంభం
## కూటమి చిత్తశుద్ధికి నిదర్శనం: ప్రత్తిపాటి

కమ్మవారిపాలెం, కనపర్రులో

అభివృద్ధి పనులకు ప్రత్తిపాటి శంకుస్థాపన



చిలకలూరిపేట, పాలపర్తి శ్రీనివాసరావు (శుభోదయం విలేఖరి) అక్టోబర్ 19: సంక్షేమం - అభివృద్ధి మేళవింపుగా ప్రజాపాలన అందిస్తామన్న కూటమి నినాదానికి నిదర్శనమే రాజధాని అమరావతి నిర్మాణ పనుల పునఃప్రారంభం అన్నారు ప్రత్తిపాటి పుల్లారావు. ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించడంతోనే 5 సంతకాలతో సంక్షేమశకానికి శ్రీకారం చుట్టిన ముఖ్యమంత్రి చంద్రబాబు 4 నెలల స్వల్ప వ్యవధి లోనే ఇక్కడ అమరావతి, అక్కడ పోలవరం పనులు ఏకకాలంలో తిరిగి పట్టాలెక్కించడానికి చేస్తు న్న కృషిని ప్రతిఒక్కరు హర్షిస్తున్నారని అన్నారు. తుళ్లూరు మండలం ఉద్దండ రాయునిపాలెం వద్ద అమరావతి నిర్మాణ పనులు పునప్రారంభిన సందర్భంగా రాజధాని ప్రాంత రైతులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వం తలపెట్టిన పల్లె పండగ- పంచాయతీ వారోత్సవాల్లో భాగంగా శనివారం చిలకలూరిపేట మండలం కమ్మవారిపాలెం, నాదెండ్ల మండలం కనపర్రులో పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు శంకుస్థాపన చేశారు. కమ్మవారిపాలెంలో రూ.7.5 లక్షలతో రహదారి, కనపర్రులో రూ.20 లక్షలతో సీసీ రహదారులు, డ్రైన్ల నిర్మాణ పనులకు భూమిపూజ చేసి శిలాఫలకాలను ఆవిష్కరించారు. అనంతరం ప్రజలతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి మాట్లాడుతూ నియోజకవర్గాన్ని ఆదర్శంగా అభివృద్ధి చేయడానికి ప్రణాళికతో పనిచేస్తున్నామన్నారు.

## గ్రామ సచివాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన డిపిఓ



సిద్ధవటం, మండల్ రిపోర్టర్ - జాకీర్ హుస్సేన్, అక్టోబర్,19 (శుభోదయం న్యూస్): సిద్ధవటం మండలం టక్కోలి గ్రామ సచివాలయాన్ని జిల్లా పంచాయతీ అధికారి రాజ్యలక్ష్మి ఆకస్మిక తనిఖీ చేసి రికార్డు పరిశీలించారు, ఈ సందర్భంగా డిపిఓ మాట్లాడుతూ గ్రామ సచివాలయ సిబ్బంది సమయపాలన దిశగా విధులకు హాజరు కావాలని విధుల నిర్లక్ష్యంలో అలసత్వం చేస్తే చర్యలు తప్పవని ఆమె సూచించారు పంచాయతీలో అపరిశుభ్రత ప్రాంతాలను గుర్తించి యుద్ధ ప్రాథమిక దిశగా పనులు చేపట్టాలని తుఫాన్ ప్రభావం కారణంగా వర్షపు నీరు నిల్వ ఉన్నచోట బ్లీచింగ్ పిచికారి చేయాలని విద్యుత్ దీపాల సమస్య లేకుండా చూడాలని సిబ్బందికి సూచించారు ఇంటి పన్నులు సకాలంలో గ్రామ ప్రజలు చెల్లించే విధంగా చూడాలని చెత్త సంపద తయారీ కేంద్రం వద్ద మొక్కలు నాటాలని ఆమె తెలియజేశారు తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ కార్యదర్శి నాగ మునిరెడ్డి ఘనంగా ఆమెను సత్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీ అభివృద్ధికి అన్ని విధాలుగా డిపిఓ సహకరించాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సెక్రెటరీ శివయ్య సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న డిపిఓ రాజ్యలక్ష్మి



సిద్ధవటం, మండల్ రిపోర్టర్ - జాకీర్ హుస్సేన్,అక్టోబర్, 19(శుభోదయం న్యూస్): గ్రామ పంచాయతీల పాలకులు ప్రజల అవసరాలను గుర్తించి గ్రామ ప్రణాళికను తయారు చేసుకోవాలని డిపీఓ రాజ్యలక్ష్మి తెలిపారు. మండల కేంద్రమైన సిద్దవటం లోని ఎంపీడీఓ కార్యాలయం సభా భవనంలో శనివారం జరిగిన ఉప సర్పంచ్, వార్డు సభ్యుల శిక్షణా కార్యక్రమాన్ని డీపీఓ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సొంత ఆధాయ వనరులపై దృష్టి సారించి గ్రామ పంచాయతీలను అభివృద్ధి చేసుకోవాలన్నారు. కేంద్ర, రాష్ట్ర బడ్జెట్లను ప్రతి ఒక్కరూ చూస్తుంటారని, కాని గ్రామ పంచాయతీ బడ్జెట్ను ఎవరూ తెలుసుకోరన్నారు. ఈ బడ్జెట్తో పంచాయతీ లోని వీధి దీపాలు. సిసిరోడ్లు. తాగునీరు, పారుశుధ్యం . హరిత రాయబారుల జీతాలు ఇవన్నీ చేసుకోవచ్చునన్నారు. గ్రామ పంచాయతీకి అసలైన అవసరాలు ఏవో గుర్తించి మంచి గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దు కోవాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ఫణి రాజకుమారి. ఈవోపీఆర్డీ మెహతాబ్ యా స్మిన్. గ్రామ కార్యదర్శులు, ఉప సర్పంచ్లు. వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పురపాలక సంఘం లో
## స్పెషల్ ఆదార్ క్యాంపులు : మున్సిపల్ కమిషనర్




చిలకలూరిపేట ,పాలపర్తి శ్రీనివాసరావు (శుభోదయం విలేఖరి) అక్టోబర్ 19:చిలకలూరిపేట పురపాలక సంఘ పరిదిలోని పురప్రజలకు అందరికి తెలియజేయునది. రాష్ట్ర ప్రభుత్వం వారు ఆధార్ ఎన్రోలేమేంట్ కొరకు, ఆధార్ నందు మార్పులు చేర్పులు చేసుకొనుటకు ప్రజల సౌకర్యార్థం చిలకలూరిపేట పురపాలక సంఘం లో స్పెషల్ ఆదార్ క్యాంపు నిర్వహించవలసినదిగా ఆదేశించియున్నారు. అందులో భాగముగా పట్టణములో 4 స్పెషల్ ఆదార్ క్యాంపు కేంద్రాలు 1) ఆర్ వి ఎస్ సి వి ఎస్ హై స్కూల్2) శారదా హైస్కూల్(ఏ బ్లాక్) 3) శారద హై స్కూల్(బి బ్లాక్) 4) బి ఆర్ ఐ జి హై స్కూల్ నందు ది.22.10.2024 నుండి ది.25.10.2024వరకు ఆధార్ ఎన్రోలేమేంట్ కొరకు మరియు ఆధార్ నందు మార్పు లు చేర్పులు చేసుకొనుటకు అవకాశము కల్పించియున్నారు. పట్టణ పుర ప్రజలు అందరూ ఈ దిగువ తెలిపిన సేవలు ఉపయోగించుకొనవలసినదిగా కోరారు. 1)కొత్త ఆధార్ ఎన్రోలేమేంట్(0-18)సంవత్సరముల లోపు వారికీ 2)డాక్యుమెంట్స్ అప్డేషన్ 3) బయో మెట్రిక్ అప్డేషన్ 4) అడ్రస్ మరియు జిల్లా ల మార్పులు వంటి ఆధార్ సంబంధిత సేవలను ప్రబుత్వం వారు నిర్దేశించిన రుసుము చెల్లించి పై తెలిపిన సేవలు వినియోగించుకోవాలన్నారు.

## శ్రీ మాల్యాద్రి లక్ష్మీనరసింహ స్వామిని దర్శించుకున్న
## కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు



కందుకూరు, అర్సీ ఇంచార్జ్ - శ్రీకాంత్ (శుభోదయం న్యూస్):ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి స్వామి, అమ్మవార్ల దర్శనం చేయించిన ఆలయ అధికారులు.అనంతరం ఆలయ ఈవోతో ఆలయ అభివృద్ధి, భక్తులకు అందుతున్న సౌకర్యాలు, ఏర్పాట్లు, ఇతర అంశాలపై మాట్లాడారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## రాష్ట్ర వ్యాప్త టైలర్ల సమస్యల మీద ముఖ్యమంత్రికి వినతి పత్రం



కందుకూరు, అర్సీ ఇంచార్జ్ - శ్రీకాంత్ (శుభోదయం న్యూస్):18 10 2024న మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయంలో మన గౌరవనీయులు ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారిని ముస్లిం మైనార్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి షేక్ రఫీ మర్యాదపూర్వం కలవడం జరిగింది ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్త టైలర్ల సమస్యలను ఆయన దృష్టికి తీసుకు వెళ్లడం జరిగింది. తొందరలో కొత్త పెన్షన్ల కార్యక్రమం మొదలవుతున్న సందర్భంగా. ప్రత్యేకించి టైలర్లకి 50 సంవత్సరాలకే పెన్షన్ మంజూరు చేయాలని మరియు టైలరింగ్ షాపులకు రాయితీ మీద విద్యుత్ సరఫరా చేయాలని ప్రభుత్వం ద్వారా విద్యార్థులకు ఇవ్వబడుతున్న యూనిఫారం దుస్తులు కుట్టడానికి టైలర్ సంఘాలకి ఇవ్వాలని టైలర్లకు కంటి చూపు పరీక్షలు చేపించి ఉచితంగా కళ్లద్దాలు సరఫరా చేయాలని ఇంకా అనేక సమస్యలు ఉన్నాయి వాటి మీద తగువిధంగా ప్రభుత్వం స్పందించి టైలర్లకు ఉపాధి పరంగా మరియు జీవన అభివృద్ధికి అనుగుణంగా ప్రభుత్వ స్పందించాలని కోరుకుంటూ ముఖ్యమంత్రివర్యులకు విన్నవించుకోవడం జరిగింది.

## భూ రీ సర్వేలో లోపాలు ఉంటే
## గ్రామ రెవెన్యూ సదస్సులో పరిష్కరించుకోండి!..

నేటి నుండి నవంబర్ 14 తేదీ వరకు జరుగు గ్రామ రెవిన్యూ సభలను సద్వినియోగం చేసుకోండి..: కావలి ఆర్డిఓ వంశీకృష్ణ



(శుభోదయంన్యూస్) కావలి : కావలిడివిజన్ లో శనివారం నుండి నవంబర్14వ తేదీవరకు జరుగుతున్న గ్రామరెవెన్యూ సదస్సులలో గతంలోజరిగిన రీసర్వేలో ఏమైనాలోపాలు ఉన్నట్లయితే ఇప్పుడుజరుగుతు న్న రెవిన్యూగ్రామసభల ద్వారా పరిష్కరించుకోవాలని కావలి రెవెన్యూడివిజినల్ అధికారి వంశీకృష్ణ తెలిపారు. శనివారం కావలిఆర్డిఓ కార్యాలయంలో ఏర్పాటుచేసినవిలేకరుల సమావేశంలో ఆయనమాట్లాడుతూ గతంలో జరిగిన రీసర్వేలో ఏమైనా సమస్యలుఉన్నట్లయితే గ్రామ సభలోపరిష్కరించుకోవాలని తెలిపారు. జాయింట్ ఫీల్డ్ లోపల ఉన్నభూమి విస్తీర్ణంనందు వ్యత్యాసాలు, పట్టాదారుపేరు మార్పులు, కోరిలేషన్ లో మార్పులు , రెవెన్యూగ్రామ సభలలో పరిష్కరించుకోవచ్చని తెలిపారు. కావలిడివిజన్ పరిధిలో 153 గ్రామాలుఉండగా వాటిలో 75 గ్రామాల్లో భూరీసర్వే పూర్తయిందన్నారు. ఈ 75 గ్రామాలకు సంబంధించి భూరీ సర్వేలోనిసమస్యలను పరిష్కరించుకోవాలని కోరారు. ఏమన్నా సమస్యలుఉన్నవారు గ్రామరెవెన్యూసభలలో తమ సమస్యలను అర్జీ రూపంలో చెప్పుకుంటే 15 రోజుల కాల వ్యవధిలో తమ భూ సమస్యలకు పరిష్కారం జరుగుతుందని తెలిపారు. ఈ గ్రామ రెవెన్యూ సభలలో ఎమ్మార్వో మండల సర్వేయర్ భూ సర్వే డిప్యూటీ తాసిల్దారు, గ్రామ సర్వేయర్ లు పాల్గొంటారని తెలిపారు. ఈ గ్రామ రెవెన్యూ సభలలో తమ సమస్యలను పరిష్కరించుకొడానికి ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ప్రతి ఒక్కరూ తప్పకుండా ఈ గ్రామ రెవెన్యూ సభలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రతి మండలంలోని ఒక గ్రామంలో ఒకరోజు గ్రామరెవెన్యూసభలు జరుగుతాయన్నారు. కావలి డివిజన్ పరిధిలో అల్లూరు మండలంలో పురిని, బోగోలు మండలంలో సాంబశివపురం, దగదర్తి మండలంలో మారెళ్ళ పాడు, దుత్తలూరు మండలంలో బ్రహ్మేస్, వింజమూరు మండలంలో బుక్కాపురం, విడవలూరు మండలంలో నందిగుంట, కలిగిరి మండలంలో వెంకన్నపాడు, కావలి మండలంలో మన్నంగిదిన్నే, కొడవలూరు మండలంలో నాయుడుపాలెం గ్రామంలో రెవిన్యూ సభలు జరుగుతున్నాయని కావలి ఆర్డిఓ వంశీకృష్ణ తెలిపారు.

## కలపాక రెవెన్యూ గ్రామ సభలో
## ప్రభుత్వ భూముల పరిరక్షణ కొరకు వినతి



విశాఖ ఉమ్మడి జిల్లా బ్యూరో - షేక్ ఇస్మాయిల్ (శుభోదయం న్యూస్ ): అనకాపల్లి జిల్లా పరవాడ మండలం కేంద్రమైన.కలపాక గ్రామంలో ఉన్న ప్రభుత్వ భూములను పరిరక్షించాలని కోరుతూ పరవాడ మండలం, ఈ.బోనంగి రెవెన్యూ, కె.గొర్లివానిపాలెం గ్రామ నివాసి చిప్పాడరామారావు శనివారం వినతి పత్రం సమర్పించుకున్నాము.పరవాడ మండలంలో భూముల'రీ'సర్వే పూర్తయిన కలపాక రెవెన్యూ గ్రామంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం వారి ఆదేశముల ననుసరించి శనివారం మండల తాసిల్దార్ ఎస్.వి.అంబేద్కర్ వారు జరిపిన 'రీ' సర్వే గ్రామసభలో వినతిపత్రం ఇవ్వడమైనది. కలపాక రెవెన్యూ గ్రామం పరిధిలో గల నీటి ప్రవాహ భూములు, కొండలు, గుట్టలు, వాగులు, పంట కాలువలు, (రుద్రభూమి)సామూహిక భూములకు సంబంధించి వినతి పత్రంలో విన్నవించుకున్నాము. ఇందుకు సంబంధించి రెవిన్యూ గ్రామసభ నిర్వహణ అధికారులు అర్జీ నమోదు చేసి సంబంధిత రసీదును జారీ చేసి యున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు ఎస్. సన్యాసిరావు, కె.సురేష్ ,బి.శీను,రమణ,జి.శీను పాల్గొన్నారు.

## పశువుల యజమాని నిర్లక్ష్యం





ఉమ్మడి, అనంతపురం జిల్లా బ్యూరో "నరేంద్ర" (శుభోదయం న్యూస్): ఈ రోజు సోమందేపల్లి మండలంలోని కొత్తపల్లి క్రాస్ వద్ద రాత్రి 7 గంటల సమయంలో సుమారు ఒక 50 పశువులు రోడ్డుకు అడ్డంగా తిరుగుతూ కొన్ని,పడుకొని కొన్ని , నిలబడి కొన్ని అటువైపుగా వెళ్తున్న బస్సులకి,లారీలకి,వాహనాలకు ఎక్కడికి వెళ్లకుండా అడ్డుపడుతున్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని పశువులు యజమానులు అయినటువంటి వారందరికీ మీడియా ముఖంగా తెలియజేయడమేమనగా ఇకపై ఇలాంటి పశువులు రోడ్డుకి అడ్డంగా ఉన్నాయంటే వాటన్నిటిని కూడా గోశాలకు తరలిస్తామని తెలియజేస్తున్నాను. ఇదివరకే రెండు మూడు సార్లు చెప్పాము అయినా ప్రజలులో ఎటువంటి మార్పు లేదు. సోమందేపల్లి ఎస్సై తెలియజేశారు.

# దమ్ముంటే అక్రమాలు, అవినీతి చూపించమంటూ సవాల్ టీడీపీ అధ్యక్షులు పయ్యావుల ప్రసాద్ రావు..



పుల్లలచెరువు, మండల్ రిపోర్టర్ – లక్ష్మణ్ (శుభోదయం న్యూస్): ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ కు ఘటైనా వాఖ్యనములు ఇచ్చిన పుల్లలచెరువు మండల టీడీపీ అధ్యక్షులు పయ్యావుల ప్రసాద్ రావు..నిన్న తాటిపర్తి చంద్రశేఖర్ నిర్వహించిన మీడియా సమావేశంలో తెలుగుదేశం పార్టీ కూటమి ప్రభుత్వంపై అలాగే తమ నాయకులపై అబద్ధాల ప్రచారాలు ఇప్పటికైనా మానుకోవాలని ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ కు పుల్లలచెరువు మండల టీడీపీ అధ్యక్షులు పయ్యావుల ప్రసాద్ రావు హితవు పలికారు. నియోజకవర్గంలో వందల మందికి బదిలీలు జరిగాయని ఏ ఒక్కరి దగ్గర డబ్బు తీసుకున్నట్లు నిరూపించగలరా, నీతి నిజాయితీకి కట్టుబడి ఉండే నాయకుడు ఇంచార్జ్ అని తెలిపారు. నియోజకవర్గంలో వైసీపీ హయాంలో మీ వైసీపీ నాయకులు చేసిన ఘనకార్యాలపై చర్చకు సిద్ధమా అంటూ సవాల్ విసిరారు.కావాలనే మా నాయకుడిపై అసత్య ఆరోపణలు చేస్తే ఊరుకోబోమని హెచ్చరించారు. చంద్రబాబు, పవన్ కళ్యాణ్, లోకేష్ ని విమర్శించే స్థాయి నీది కాదని, నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని మండిపడ్డారు. నియోజకవర్గ సమస్యలపై మాట్లాడటం చేతకాదు కానీ బురద రాజకీయం చేయడం మాత్రమే మీకు తెలుసన్నారు. మచ్చుతునకైన మీ నాయకుడి ఇసుక దోపిడీ పై చర్చకు సిద్ధమా అని ప్రశ్నించారు. ఇప్పటికైనా మీ వైసీపీ నాయకులు దోచుకున్న దానిపై దృష్టి పెట్టాలని లేకపోతే రాబోవు రోజులలో ప్రజలే మీకు బుద్ధి చెబుతారని తెలిపారు.

# రాష్ట్రస్థాయి పోటీలకు పాకల విద్యార్థులు ఎంపిక



సింగరాయకొండ (శుభోదయం న్యూస్): రాష్ట్రస్థాయి జూడో పోటీలకు పాకల విద్యార్థిని, విద్యార్థులు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ డి.వివిఎస్ ప్రసాద్ తెలిపారు. జిల్లా స్థాయి జూడో ఎంపిక కార్యక్రమంలో అండర్ -17 విభాగంలో వివిధ వెయిట్ కేటగిరిలలో ప్రతిభ చూపిన విద్యార్థిని విద్యార్థులు



రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు పిల్లి.హజరత్తయ్య తెలిపారు.బాలికల విభాగంలో 1) కె.హర్షిత(-36) 2)కె.పూజిత(-40) 3)వి,శృతి (-44) 4)కె.సిపోరా(-48) 5) వి.వైష్ణవి (-52) 6)సి.హెచ్ .హెప్సిబా(-57) 7)వి.వెన్నెల(-63) ?? కె స్వరూప(-70)బాలుర విభాగంలో 1) %జ౧%.కళ్యాణ్ కుమార్ (-40) 2).శ్రీరామ్ (-45) 3) కె. నాగ వెంకట సాయి (-50) 4) వి. ధరణి కుమార్ (-55) 5) %చీ% నాగధనూష్ (౦50) కేజిల విభాగంలో ఎంపికైనారు. వీరు ఈనెల 20 నుంచి 21 వ తేదీ వరకు తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి లో జరిగే జూడో పోటీలలో పాల్గొనున్నారు. ఎంపికైన విద్యార్థిని,విద్యార్థులను గ్రామస్తులు,ఉపాధ్యాయులు అభినందించారు

# టంగుటూరులో పేలవంగా పల్లె పండుగ కార్యక్రమం!



టంగుటూరు, మండల రిపోర్టర్ – వెంకటేశ్వర్లు (శుభోదయం న్యూస్) : రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న పల్లె పండుగ కార్యక్రమం టంగుటూరులో పేలవంగా జరిగింది. భారీ వర్షాల కారణంగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేయవలసిన మంత్రులు జిల్లా కలెక్టర్ రాకపోవడం జరిగిందని టిడిపి పార్టీ శ్రేణులు తెలిపాయి. ఈ



క్రమంలో జరిగిన ఈ సభా కార్యక్రమానికి స్థానిక టిడిపి సీనియర్ నాయకులు బెజవాడ వెంకటేశ్వర్లు సభాధ్యత వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన స్థానిక మాజీ సర్పంచ్ ప్రముఖ పారిశ్రామికవేత్త బెల్లం జయంత్ బాబు తదితరులు ముందుగా వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన శిలాఫలకను ఆవిష్కరించడం జరిగింది. తదనంతరం జరిగిన సభా కార్యక్రమంలో జయంత్ బాబు మాట్లాడుతూ టంగుటూరు మండలానికి 2.75 కోట్ల రూపాయల మేరకు అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి ప్రభుత్వం మంజూరు చేయడం జరిగిందని ఈ క్రమంలో ఒక్క టంగుటూరు గ్రామానికి సంబంధించి 50 లక్షల రూపాయలు కేటాయించడం జరిగిందన్నారు. ఈ క్రమంలో మొత్తం 16 చోట్ల పనులు గుర్తింపు చేయడం జరిగిందని ఇప్పుడు ప్రభుత్వం కేటాయించిన 50 లక్షల రూపాయలు కేవలం ఏడు పనులకు సరిపోతాయన్నారు. మిగతా పనులు పూర్తి చేయడానికి రాష్ట్ర నాయకత్వాన్ని అభ్యర్థించడం జరిగిందని మిగిలిపోయిన పనులను కూడా పూర్తి స్థాయిలో పూరించేందుకు తమ వంతు సహకారం అందిస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ క్రమంలో నూతనంగా నియమితులైన మండల స్థాయి అధికారులు తమ వంతు బాధ్యతలను నెరవేర్చే క్రమంలో ముందుండాలన్నారు. అందరి సహకారం ఉంటేనే అభివృద్ధి సాధ్యమని తెలిపారు. ఇదిలా ఉండగా టంగుటూరు మండలానికి సంబంధించిన ఎన్ జి ఎన్ ఆర్ ఈ జి ఎస్ సిబ్బంది సకాలంలో విధులకు హాజరు కాకపోవడం కారణంగా వారిపై శాఖాపరమైన చర్యలకు జిల్లా పిడి అధికారికి ఫిర్యాదు చేయనున్నట్లు సంబంధిత జిల్లా అధికారి పి వెంకట స్వామి (ఏపీవో)వెల్లడించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు కామని విజయ్ కుమార్ చదలవాడ చంద్రశేఖర్ కామని నాగ శ్రీను మక్కెన కోటేశ్వరరావు మహిళా నాయకురాలు తోకల భారతి పంచాయతీ సర్పంచ్ ఎం మమత ఎంపీడీవో ఆర్ దేవసేన కుమారి ఏపీవో ఎం సుభాషిని ఏపీఎం సుబ్బారావు వెంకట్రావు పంచాయతీ సెక్రెటరీ హరిబాబు తదితరులు వారి సిబ్బంది మరియు పట్టణ ప్రజలు పాల్గొనడం జరిగింది.

# మొదలైన డాక్టర్ ఉగ్ర మార్కు అభివృద్ధి ఐదు కోట్ల నిధులతో సిమెంట్ రోడ్లకు శంకుస్థాపన చేసిన డాక్టర్ ఉగ్ర



ప్రకాశం జిల్లా బ్యూరో– చంద్ర (శుభోదయం న్యూస్): కనిగిరి నియోజకవర్గం పామూరు పట్టణంలో గత చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా ఒకేసారి ఐదు కోట్ల నిధులతో సిమెంట్ రోడ్లను నిర్మించడం కొత్త చరిత్రకు



శ్రీకారం అని పామూరు మాజీ సర్పంచ్ డివి మనోహర్ అన్నారు. శనివారం పట్టణంలోని విరాట్ నగర్ నందు 50 లక్షల నిధులతో నిర్మించనున్న సిమెంట్ రోడ్డు కు సంబంధించిన శిలాఫలకమును కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఉగ్ర మాట్లాడుతూ పామూరు పట్టణానికి అవసరమైన మౌలిక వసతులు, రోడ్లు, విద్యుత్, మంచినీరు, వైద్య సౌకర్యం అందరికీ అందేలా ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేశామని అన్నారు. గత వైసిపి పాలకులు రోడ్ల నిర్మాణాలు జరపకుండానే



బిల్లులు కాజేసారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం పారదర్శకంగా మద్యం టెండర్లు నిర్వహించి తక్కువ ధరలతో మద్యాన్ని విక్రయించేలా నిర్ణయించిందని అన్నారు. వైసీపీ ప్రభుత్వంలో నాసిరకం మద్యంతో ఎన్నో కుటుంబాలు కుటుంబ పెద్దను కోల్పోయి ఎన్నో కుటుంబాలు బజారును పడ్డాయని అన్నారు. వైసీపీ పాలకులు ఐదేళ్లు చేయలేని పనులను కేవలం 100 రోజులలోనే కూటమి ప్రభుత్వం చేసి చూపించిందని తెలిపారు. ముఖ్యంగా పట్టణంలో ట్రాఫిక్ సమస్యతో వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ట్రాఫిక్ పై ప్రత్యేక దృష్టి సారించి సమస్యను పరిష్కరించాలని ఆయన అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పువ్వాడి రామారావు, బొల్లా నరసింహారావు, ఆకుపాటి వెంకటేష్, ఉప్పలపాటి హరిబాబు, మెంటా నరసింహారావు, ఎన్ సాంబయ్య, తడికమల్ల సుబ్బారావు, పంచాయతీ కార్యదర్శి జివి అరవింద, ఎంపీడీవో సురేష్, నీరు కట్టు నాయబ్ రసూల్, సోమిశెట్టి శ్రీనివాసులు, ఆర్ఆర్ రఫీ, షేక్ కాజా రహమతుల్లా, కావేరి రసూల్, కృష్ణవేణి, హరిప్రియ,సరాబు చంద్ర, కోడిగుంపల నాయబ్ రసూల్, పలువురు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మునగాకు వినియోగంతో 300 రకాల వ్యాధులు దూరం గోళ్ళ పద్మజ, (సెక్టార్ సూపర్వైజర్)





ప్రకాశం జిల్లా బ్యూరో – చంద్ర (శుభోదయం న్యూస్ ):300 రకాల వ్యాధులను దూరం చేసే మునగాకు ను తినే ఆహారంలో ప్రతి ఒక్కరు చేర్చుకోవాలని సెక్టార్ సూపర్వైజర్ గొళ్ళ పద్మజ అన్నారు. శనివారం కనిగిరి నియోజకవర్గం పామూరు మండలం అపమాంబపురం అంగన్వాడి కేంద్రం నందు ఆమె ఆధ్వర్యంలో మునగాకు వినియోగంపై తల్లులు, గర్భిణీలు, బాలింతలు, గ్రామస్తులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. మునగాకుతో తయారుచేసిన అనేక రకాల వంటకాలను ప్రదర్శించి అవి తినడం ద్వారా జరిగే మంచిని ఆమె వివరించారు. ముఖ్యంగా ప్రాణాంతకమైన క్యాన్సర్ ను అరికట్టే శక్తి, రక్తహీనతను అధిగమించే శక్తి మునగాకు లో ఉందని ఆమె సూచించారు. పాలిచ్చే తల్లులకు మునగాకు కూర పెడితే పాలు పెరుగుతాయని, మునగాకు రసాన్ని పాలలో కలిపి పిల్లలకి ఇస్తే వారి ఎముకలు బలంగా దృఢంగా తయారవుతాయని అన్నారు. వీటిలో ప్రోటీన్లు, కార్బోహైడ్రేట్లు, క్యాల్షియం, ఐరన్ సూక్ష్మ పోషకాలు అధికంగా లభిస్తాయన్నారు. ఇన్ని లాభాలు కలిగిన మునగ చెట్టును మీ పెరటిలో పెంచుకోవాలని అలాగే మునగాకును విరివిగా వంటల్లో వినియోగించాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం ఎన్ ప్రత్యూష, మంగమ్మ, పి రమణమ్మ, వి కుమారి, కె ఆరీష్ , పి దీప్తి, కే నాగ దివ్య, బి పద్మ , ఏ సావిత్రి పలువురు తల్లులు గర్భిణీ స్త్రీలు బాలింతలు గ్రామస్తులు పాల్గొన్నారు.

# చౌటపల్లి ఆంజనేయస్వామి ఆలయంలో గుడి గంటలు చోరీ



ఎర్రగొండపాలెం, నియోజకవర్గం ఇంచార్జి – కాకర్ల కోటయ్య (శుభోదయం న్యూస్): మండలకేంద్రమైన పుల్లల చెరువు పట్టణ సమీపం లోని చౌటపల్లి ప్రసన్నఅంజనేయ స్వామి ఆలయంలో గుడి గంటలు చోరీకి గురయ్యాయి. శనివారం ఉదయం ఆంజనేయ స్వామి గుడికి వెళ్లి పూజారి తలుపులు తెరిచి చూడగా గుడిలో గంటలు చోరీకి గురైనాయని,గుర్తుతెలియని వ్యక్తులు చోరీ చేశారని ఆలయ పూజారి కె.ఉమామహేశ్వరశర్మ తెలిపారు.గుడికి ఉత్తర ద్వారం వైపు ఉన్న గడియ పగులగొట్టి లోనికి ప్రవేశించి ఒక పెద్ద గంట,దాదాపు ముప్పై చిన్నగంటలు చోరీకి గురయ్యాయన్నారు.వీటి విలువ ముప్ఫయి వేల రూపాయల విలువ ఉంటాయని ఆయన తెలిపారు.ఈ చోరీ సంఘటన పై స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లు ఆలయ పూజారి కె.ఉమామహేశ్వర శర్మ తెలిపారు.

# భైరవకోన జలపాతాన్ని సందర్శించిన డాక్టర్ ఉగ్ర, దివి శివరాం



ప్రకాశం జిల్లా బ్యూరో– చంద్ర (శుభోదయం న్యూస్): ప్రకాశం జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం పర్యాటక కేంద్రం భైరవకోన (త్రిముఖ దుర్గాంబ దేవి)ను సందర్శించిన కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర



నరసింహారెడ్డి, కందుకూరు మాజీ శాసనసభ్యులు డాక్టర్ దివి శివరాం. ఈ సందర్భంగా భైరవకోనలోని అత్యంత సుందర ప్రదేశాలను, జలపాతాన్ని వారు సందర్శించారు. కార్యక్రమంలో బొల్లా నరసింహారావు, సయ్యద్ అమీర్ బాబు, కోటిరెడ్డి, పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# మహనీయులు అంబేద్కర్ పురస్కారం అందుకున్న వంశీ యాదవ్



ఏపీ స్టేట్ బ్యూరో – కోటేశ్వరావు (శుభోదయం న్యూస్): తిరుపతి మహతికాలక్షేత్రంలో కలం ట్రస్ట్ రోటరీ తిరుపతి వారి ఆధ్వర్యంలో జరిగిన అబ్దుల్ కలాం బర్త్ డే సందర్భంగా నిర్వహించిన కలం అన్యువల్ మీట్ ఫంక్షన్ లో స్వేచ్ఛా ఫౌండేషన్ ఫౌండర్ వంశీకి అరుదైన గౌరవం దక్కింది తాను చేస్తున్న సేవలను గుర్తించి వారికి అబ్దుల్ కలాం నేషనల్ ఫాలో షిప్ పురస్కారం ఇస్రో ఇంజనీర్ శాస్త్రవేత్త భవాని కుమార్ ఇంటర్నేషనల్ శాస్త్రవేత్త భావాని నిది సివిల్ ఇంటర్ నేషనల్ జాతీయ అధ్యక్షులు వై ఎస్ యాదవ్ డాలర్ గ్రూప్ చైర్మన్ దివాకర్ నడుమ ఈ అవార్డు వంశీ అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహనీయులు భారతదేశం గర్వించదగ్గ వేక్తి అంబేద్కర్ 11 ప్రెసిడెంట్ అఫ్ ఇండియా పురస్కారం అందుకోవడం చాలా సంతోషకరమైన చెప్పారు. ఈ కార్యక్రమంలో వివిధ స్వచ్ఛంద సంస్థలు ఉత్తమ ఉపాధ్యాలు వివిధ స్కూల్ కాలేజీ విద్యార్థుల నృత్య ప్రదర్శన నడుమ ఈ కార్యక్రమం జరిగింది.

# పల్లె పండుగతో గ్రామాలకు మహర్దశ గ్రామాభివృద్ధే ధ్యేయంగా

కూటమి ప్రభుత్వం పనిచేస్తుంది : ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



ఏపీ స్టేట్ బ్యూరో - కోటేశ్వరరావు (శుభోదయం న్యూస్): ఎన్టీఆర్ జిల్లా, వీరులపాడు మండలం : 19 అక్టోబర్ 2024పంచాయతీలో ప్రతి గ్రామం అభివృద్ధి చెంది, ప్రజల జీవన ప్రమాణాలు మెరుగై, ఆర్థిక స్థితిగతులు మెరుగుపర్చడమే కూటమి ప్రభుత్వం లక్ష్యమని నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అన్నారు. పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా శనివారం నందిగామ నియోజకవర్గం వీరులపాడు మండలం



పెద్దాపురం, జయంతి మరియు చౌటపల్లి గ్రామాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన కార్యక్రమాలను పెద్ద ఎత్తున చేపట్టారు. పెద్దాపురంలో 30 లక్షలు జయంతిలో 50 లక్షలు చౌటపల్లి లో 20 లక్షల నిధులతో భూమి పూజ కార్యక్రమాలకు అధికారులు కూటమినేతలతో కలిసి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, తెలుగుదేశం అధికారంలో ఉన్న కాలంలోనే పల్లెల అభివృద్ధికి చంద్రన్న బాట ద్వారా అనేక రహదారుల నిర్మాణం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వానికి బాధ్యతలు వచ్చిన తర్వాత గ్రామాలు అభివృద్ధి దిశగా పయనిస్తున్నాయని ఆమె పేర్కొన్నారు. పల్లె పండుగ కార్యక్రమం ద్వారా పల్లెలలో మౌలిక సదుపాయాల కల్పనకు, గ్రామపంచాయతీల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున చర్యలు తీసుకుంటుందని వివరించారు. అనంతరం వైఎస్ఆర్ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలోకి విచ్చేసిన గ్రామ సర్పంచ్ పల్లెపోగు పుల్లయ్యను కూటమి నేతలతో కలిసి పార్టీ కండువా కప్పి తెలుగుదేశం పార్టీలోకి సాదరంగా ఆహ్వానించిన శాసనసభ్యులు శ్రీమతి తంగిరాల సౌమ్య.

## జోరు వానతో రాకపోకలు తీవ్ర అంతరాయం బ్రిడ్జ్ ఏర్పాటు చేయాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు



ప్రకాశం జిల్లా బ్యూరో - చంద్ర (శుభోదయం న్యూస్): ఉదయగిరి నియోజకవర్గం దుత్తలూరు మండలంలోని తిమ్మాపురం గ్రామ పంచాయతీలోని ఊర చెరువు శనివారం నాడు కురిసిన వర్షానికి నిండి అలుగు ద్వారా తీవ్రస్థాయిలో వర్షపు నీరు వస్తుండడంతో గ్రామంలోని ప్రజలు రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. దాంతో స్థానికంగా ఉన్నటువంటి ప్రజలు వివిధ అత్యవసర పనులకు వెళ్ళుటకు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. స్థానిక ప్రజలు ఎన్నో ఏళ్లగా వర్షం కురిసినప్పుడల్లా ఊర చెరువు నిండి అలుగు ద్వారా ఉధృతంగా ప్రవహిస్తున్నప్పుడు గ్రామ ప్రజలు తీవ్రంగా రాకపోకలకు అంతరాయం ఏర్పడుతుందని అన్నారు. గతంలో అనేక మంది పాలకులు వచ్చి చూసి వెళ్తున్నారు తప్పితే శాశ్వత పరిష్కారం గ్రామ ప్రజలకు చేయటం లేదని ప్రజలు వాపోయారు. ఇప్పటికైనా అక్కడ బ్రిడ్జ్ ఏర్పాటు చేసి ప్రజలకు రాకపోకలకు ఇబ్బంది లేకుండా చూడాలని కోరుచున్నారు. అలుగు తీవ్రస్థాయిలో వస్తున్నందున ప్రస్తుతం గ్రామంలో పలువురు మహిళలు వైద్య చికిత్స నిమిత్తం గ్రామం విడిచి చికిత్స కు వెళ్లటానికి అవకాశం లేకుండా ఉందని స్థానికులు తెలిపారు.

## టీ.బిసి ప్రజా సంఘం అధ్యక్షులు అనిల్ యాదవ్ ను కలిసి శుభాకాంక్షలు తెలిపిన సంగెం జర్నలిస్టుల బృందం..



సంగెం, (శుభోదయం న్యూస్):తెలంగాణ బిసి ప్రజాసంఘం సంగెం మండలానికి అధ్యక్షునిగా నూతనంగా ఎన్నికైన వేల్పుల అనిల్ యాదవ్ ను శనివారం రోజున సంగేం మండలానికి చెందిన జర్నలిస్టులు



శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం స్వీట్లు పంచి బాణాసంచా కాల్చారు.కలిసిన వారిలో జర్నలిస్టులు పుల్ల సతీష్,బాషిపాక రాములు,మచ్చిక వీరస్వామీ,ముదురుకోలా సందీప్,సిద్ధ నాగారాజు తదితరులు పాల్గొన్నారు.

## గ్రీన్ ఇనిషియేటివ్స్ మరియు ఎనర్జీ-సేవింగ్ ప్రాక్టీసెస్ కోసం సిబిఐటికు ఐఎస్ఓ పొడిగింపు



హైదరాబాద్, (శుభోదయం న్యూస్): చైతన్య భారతి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కి గ్రీన్ ఇనిషియేటివ్స్, ఎనర్జీ సేవింగ్ ప్రాక్టీసెస్ లో చేసిన విశేష కృషి కోసం ప్రతిష్టాత్మక ఐఎస్ఓ సర్టిఫికేషన్ల పొడిగింపు లభించింది. పర్యావరణ పరిరక్షణ కోసం చేపట్టిన వివిధ కార్యక్రమాలు, విద్యార్థులు, సిబ్బంది మధ్య పర్యావరణ అవగాహనను పెంపొందించడంలో సి బి ఐ టి చేసిన కృషికి ఈ గుర్తింపు లభించింది.ఈ సందర్భంలో హెచ్ వై ఎమ్ ఇంటర్నేషనల్ సర్టిఫికేషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ ఆలపాటి శివయ్య గారు మాట్లాడుతూ, సి బి ఐ టి పర్యావరణ సంరక్షణ మరియు ఎనర్జీ సేవింగ్ కార్యక్రమాలలో దేశంలో ఆదర్శంగా నిలిచింది. వారి పర్యావరణ సత్సంభంధాలకు అంకిత భావం ప్రశంసనీయం. ఈ ఐ ఎస్ ఓ సర్టిఫికేషన్ల పొడిగింపు, వారి ఆధునిక పర్యావరణ ప్రమాణాలకు అనుగుణంగా చేపట్టిన కృషికి గుర్తింపు. అని అన్నారు సి బి ఐ టి ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సి. వి. నరసింహులు మాట్లాడుతూ, ఈ అవకాశాన్ని సి బి ఐ టి కి మరో మైలురాయిగా పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఐక్యూఏసీ డైరెక్టర్ ప్రొఫెసర్ ఎన్వీ కోటేశ్వరరావు, డాక్టర్ బి సురేష్ కుమార్, ప్రొఫెసర్ కె జగన్నాధరావు, డాక్టర్ ఎన్ఎల్ఎన్ రెడ్డి, డాక్టర్ జి విజయలక్ష్మి, డాక్టర్ జిఎన్ఆర్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## వనదుర్గమ్మను దర్శించుకున్న న్యాయమూర్తి



పాపన్నపేట, (శుభోదయం న్యూస్ ): ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మెదక్ జిల్లా ఏడుపాయల వనదుర్గమ్మ ఆలయం.శనివారం రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి విజయ్ సేన్ రెడ్డి అమ్మవారిని దర్శించుకున్నారు.అర్చకులు



శంకర్ శర్మ,పార్థివ శర్మ గర్భగుడిలో మాత కి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ మర్యాదలతో వారికి స్వాగతం పలికారు.హరిత హొటల్ ప్రాంగణంలో హైకోర్టు న్యాయమూర్తి పోలీస్ గౌరవ వందనం స్వీకరించారు.ఈసందర్బంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి లక్ష్మి శారద,ఎస్.పి ఉదయ్ కుమార్,అదనపు పాలనాధికారి వెంకటేశ్వర్లు,ఆర్డీవో రమాదేవి,ఆలయ ఈఓ చంద్రశేఖర్,బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సుభాష్ గౌడ్ తదితరులు ఉన్నారు.

## 21వ డివిజన్‌లో అభివృద్ధి పనులను పరిశీలించిన నగర మేయర్



రామగుండం మండలం రిపోర్టర్-తిరుపతి, (శుభోదయం న్యూస్): రామగుండం కార్పొరేషన్ 21వ డివిజన్ రామగుండంలో జరుగుతున్న అభివృద్ధి పనులను నగర మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్ పరిశీలించారు. 21వ డివిజన్ కార్పొరేటర్ ఆమ్రిన్ ఫాతిమా సలీం బేర్ గారు ఉన్నారు రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ ఆదేశాల మేరకు 21వ డివిజన్ లోని అన్ని ప్రాంతాలను పరిశీలించారు. ఇటీవల కాలంలో డివిజన్‌లో నిర్మిస్తున్న రోడ్లు తదితర కనీస సదుపాయాలు పర్యవేక్షించారు. టి.యు.ఎఫ్.ఐ.డి.సీ నిధులతో జరుగుతున్న అభివృద్ధి పనులను పర్యవేక్షించారు. నాణ్యత తో కూడిన అభివృద్ధి పనులు చేయాలని సదరు గుత్తె దారులకు, అధికారులకు సూచించారు. అదేవిధంగా డివిజన్ లోని ప్రజలను స్వయంగా కలిసి సమస్యలను గురించి అడిగి తెలుసుకున్నారు. వీలైనంత త్వరగా డివిజన్ లోని సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఎలాంటి ఇబ్బందులు ఉన్న అధికారుల దృష్టికి తీసుకురావాలని పేర్కొన్నారు. ఆయన వెంట అధికారులు, ప్రజా ప్రతినిధులు ఉన్నారు.

## టిపిటిఎఫ్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఓటర్ అవగాహన సదస్సు



గోదావరిఖని టౌన్, రిపోర్టర్-సురేష్, (శుభోదయం న్యూస్) : స్థానిక శారదానగర్ లోని శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ ఫోరం పెద్దపల్లి జిల్లా ఆధ్వర్యంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటర్ నమోదు అవగాహన కార్యక్రమానికి పెద్దపల్లి జిల్లా టిపిటిఎఫ్ అధ్యక్షులు ఆవుల రాజేష్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై ఉపాధ్యాయుని ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడుతూ... ప్రతి ఒక్క గ్రాడ్యుయేట్ మరియు నిరుద్యోగ యువతీ యువకులు మరియు వివిధ రంగాల్లో పనిచేసేటువంటి పట్టభద్రులు,అందరూ కూడా ఓటు హక్కును వినియోగించుకోవాలని తప్పనిసరిగా ఓటు హక్కును ఆన్లైన్ లో కానీ ఆఫ్లైన్లో గాని నమోదు చేసుకోవాలని,ఇది ప్రత్యేకమైనటువంటి ఎలక్షన్ చదువుకున్న వారు మాత్రమే వేయగలిగే ఓటు అని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రాడ్యుయేట్స్ టీచర్స్ ఎమ్మెల్సీ ఓటర్ నమోదు అవగాహన సదస్సులు నిర్వహించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు . ఈ కార్యక్రమంలో టి పి టి ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ఎస్ మూర్తి, పత్తి రాజి రెడ్డి ,పాఠశాల కార్యదర్శి దుర్గా ప్రసాద్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## విద్యార్థులు చదువులో తల్లిదండ్రుల భాగస్వామ్యం తప్పనిసరి

డీఈవో రాదాకిషన్



పాపన్నపేట, (శుభోదయం న్యూస్): విద్యార్థులు చదువులో తల్లిదండ్రుల భాగస్వామ్యం తప్పనిసరి అని జిల్లా విద్యాశాఖాధికారి అన్నారు. మండల పరిధిలో కుర్తివాడ ఉన్నత పాఠశాలలో శనివారం జరిగిన



తల్లిదండ్రుల సమావేశం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువులో తల్లిదండ్రుల భాగస్వామ్యం తప్పనిసరి అని అన్నారు ఇంట్లో చదువుకునే వాతావరణాన్ని కల్పించాలని కోరారు ఈ సమావేశంలో మండల విద్యాధికారి ప్రతాప్ రెడ్డి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు ఉపాధ్యాయులు మేఘ్య వెంకట్రామిరెడ్డి , శివకుమార్ లోక్యా, బాలరాజు , భూషణం , కుమార్ గౌడ్ , ప్రవీణ్ పాల్గొన్నారు.

## రేపు దోమలో బీ ఆర్ ఎస్ ధర్నా బీ ఆర్ఎస్ పార్టీ దోమ మండల అధ్యక్షుడు గోపాల్ గౌడ్



దోమ (శుభోదయం న్యూస్): బీ ఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి ఆదేశానుసారం రేపు దోమ బస్ స్టాండ్ దగ్గర ఉదయం 9.30 నిమిషాలకు నిరసన కార్యక్రమం ఉంటుంది. రైతులకు ఇవ్వాల్సిన వర్షాకాల రైతు భరోసా (రైతు బంధు) ఏగొట్టిన కాంగ్రెస్ ప్రభుత్వ తీరును వ్యతిరేకిస్తూ నిరసన తెలుపుతూఎకరానికి 15 వేల రైతు భరోసా ఇస్తామని చెప్పి రైతులను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరును ఎండగట్టాలని పార్టీ శ్రేణులకు కేటీఆర్ సూచన చేయడం జరిగింది.కావున దోమ మండల బి ఆర్ ఎస్ పార్టీ శ్రేణులు,కార్యకర్తలు నాయకులు పాల్గొని నిరసన కార్యక్రమంను విజయవంతం చేయాలని కోరారు..

## పుస్తకాలు పట్టుకొని చదువుకునే చేతులతో చీపుర్లతో ఉడుస్తున్న పిల్లలు....



దోమ (శుభోదయం న్యూస్): పాఠాలు చెప్తారని పాఠశాలకు పిల్లలను పంపిస్తే బీసీ వసతి గృహాల్లో పనులు చేయిస్తున్నారని స్థానికులు మండిపడుతున్నారు. వికారాబాద్ జిల్లా దోమ మండల కేంద్రంలోని గల బీసీ హాస్టల్లో సిబ్బంది పిల్లలతో కసు వుడిపిస్తున్నారని స్థానికులు మాట్లాడుకుంటున్నారు. ఇదేంటి సార్ పిల్లలతో ఇలా చేస్తున్నారని కొందరు అడగగా పొంతన లేని సమాధానం ఇచ్చారు. ఓ పక్క ప్రభుత్వం వారికి సూచనలు ఇస్తున్న అవి ఏమాత్రం లెక్కచేయకుండా తమకు ఇష్టం వచ్చినట్లుగా పిల్లలతో పనులు చేయిస్తున్నారని ఆరోపణలు జోరుగా వినిపిస్తున్నాయి. కావున ఉన్నతాధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని పిల్లల తల్లిదండ్రులు, స్థానికులు కోరుతున్నారు.

## జీవితం పై విరక్తి చెంది ఆత్మహత్య



కామారెడ్డి జిల్లా ప్రతినిధి పోచయ్య (శుభోదయం న్యూస్ ): లింగంపేట పట్టణానికి చెందిన జినుగారి రాజు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు.కేసు యొక్క వివరములు క్రింది విదంగా వున్నాయి. మృతుడైనటువంటి జినుగారి రాజు తండ్రి కాశీనాథ్ వయసు : 46 సం:లు,నివాసం లింగంపేట గారికి అందాజా 19 సంవత్సరాల క్రితం లావణ్యతో పెళ్లయింది.మృతునికి ఇద్దరు కుమార్తెలు. పేర్లు తనూజ (14),మేఘన(9). మృతుడు తన కుటుంబ సభ్యులతోపాటు అందాజా నాలుగు సంవత్సరాల నుండి కామరెడ్డి లో ఉంటూ సెంట్రింగ్ పని చేసుకుంటూ జీవిస్తున్నాడు. మృతుడు కల్లుకు, జూదం ఇతర చెడు వ్యసనాలకు బానిసై అప్పుల పాలైనాడు. దాంతో జీవితంపై విరక్తి చెంది లింగంపేట్ లోని తన కూలిపోయిన పాత ఇంటిలో ఉరివేసుకొని చనిపోయినాడు.మృతుడు భార్య అయిన లావణ్య దరఖాస్తు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ అరుణ్ తెలిపారు.

# ఛాతి నొప్పి భరించలేక ఆత్మహత్య



కామారెడ్డి జిల్లా ప్రతినిధి పోచయ్య ( శుభోదయం న్యూస్): లింగంపేట పట్టణానికి చెందిన దొడ్ల దేవిదాస్ చాతి నొప్పి భరించలేక ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడని లింగంపేట ఎస్సై అరుణ్ తెలిపారు. కేసు యొక్క వివరములు క్రింది విధంగా ఉన్నాయి. మృతుడైన టువంటి లింగంపేట గ్రామానికి చెందిన దొడ్ల దాస్ గౌడ్ తండ్రి నారా గౌడ్, వయస్సు - 53 సంవత్సరాలు, అతనికి అందజా ఆరు సంవత్సరాల క్రితం చాతి నొప్పితో బాధపడగా హైదరాబాదులోని మల్లారెడ్డి ఆసుపత్రి నందు చూపించగా గుండెకు స్టంట్ వేయడం జరిగింది. అలా రెండుసార్లు స్టంట్స్ వేయడం జరిగింది. మృతుడు తన కొడుకు కూతురుతో పాటు హైదరాబాదులో ఉంటున్నాడు. మృతుడు గురువారం నాడు హైదరాబాద్ నుండి కుటుంబ సభ్యులకు ఎవరికి చెప్పకుండా లింగంపేట్ కు వచ్చినాడు అని,కుటుంబ సభ్యులు తెలిపారు.శనివారం నాడు మధ్యాహ్నం 3:30 గంటలకు మృతుడు తన ఇంటిలో ఉరి వేసుకుని చనిపోయినాడు. మృతుడు చాతినొప్పి భరించలేక జీతం పై విరక్తి చెంది ఉరివేసుకొని చనిపోయినాడు అని మృతిని కొడుకైన విశాల్ గౌడ్ దరఖస్తు ఇవ్వగా కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించనైనది అని ఎస్ఐ అరుణ్ తెలిపినారు.

## హ్యూమన్ రైట్స్ కౌన్సిలింగ్ ఫర్ ఇండియా పెద్దపల్లి జిల్లా ప్రెసిడెంట్ గా కొండల రాజేందర్ కుమార్ నియామకం



గోదావరిఖని టౌన్, రిపోర్టర్ - సురేష్, (శుభోదయం న్యూస్): హ్యూమన్ రైట్స్ కౌన్సిలింగ్ ఫర్ ఇండియా టహెచ్.ఆర్.సి.ఐఈ కొండల రాజేందర్ కుమార్ గారిని పెద్దపల్లి జిల్లా ప్రెసిడెంట్ గా నియమించడం జరిగింది. నియమించినవారు నషనల్ చెర్మన్ చెన్నూపాటి శ్రీకాంత్ గారు మరియు నేషనల్ జనరల్ సెక్రటరీ నందం నర్సిములు గారు మరియు అడిష్నల్ జనరల్ సెక్రటరీ మాదాసు చారేంద్ర గారు కలిసి ఉత్తర్వులు జరిచేయడం జరిగింది.కొండల రాజేందర్ కుమార్ గారు మాట్లాడుతూ సమస్య మీది పరిష్కారం మాది-లిఅంటూ దళిత పిడిత పేద బలహీన ప్రజల అణగారిన కులాల వారికీ అగ్రవర్ణ కులల లో ఉండబడే పెద ప్రజలకు విక్రమార్కుడిలా పనిచేస్తానన్నారు.మానవహక్కుల ఉలంగాణ లేని సమాజం కోసం అహర్నిశలు కష్టపడతానన్నారు.ఏంతటివరైనా వారు ఏ హొదాలో వున్నా కూడా అన్యాయం జరిగితే సాహించేదిలేదన్నారు.మానవహక్కుల ఉలంగాణ జరిగితే న్యాయపోరాటం చేస్తానాని హామీయిచ్చారు.అవినీతి లేని సమాజన్ని చూడాలనీ ఆశిస్తున్నాను అన్నారు.డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు భారత రాజ్యాంగంలో పొందుపరచబడిన ఆర్టికల్ 14 ఆర్టికల్ 19 ఆర్టికల్ 21 ప్రకారం అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి ప్రజలను చైతన్యం చేయడం కోసం అహర్నిశలు కష్టపడతానని హామీ ఇవ్వడం జరిగింది. ప్రజా సమస్యల పట్ల బాధ్యతతో పనిచేస్తానని పత్రిక ప్రకటన ధ్వరా తెలియజేస్తున్నాను. నా నియమానానికి సహకరించిన జాతీయస్థాయి నాయకులకు మరియు స్టేట్ మరియు డిస్టిక్ నాయకులకు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

## హిందువులపై లాటిచార్జీని తీవ్రంగా ఖండించిన....

## శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక అధ్యక్షులు రామకోటి రామరాజు



హైదరాబాద్, (శుభోదయం న్యూస్): సికింద్రాబాద్ లోని ముత్యాలమ్మ గుడి దగ్గర శనివారం నాడు శాంతియుతంగా ర్యాలీ నిరసిస్తున్న హిందువులపై లాఠీచార్జి చేయడం తీవ్రంగా ఖండించారు. శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజుఈ సందర్భంగా మాట్లాడుతూ ముత్యాలమ్మ దేవాలయంపై దాడిచేసిన వారిని వెంటనే శిక్షించాలని కోరారు. ఉగ్రవాద లక్షణాలు ఉన్న వారిపై లాఠీచార్జీ చేయాలి కానీ ఇలా హిందువుల పైన చేయడం సరైనది కాదన్నారు. హిందూ మనోభావాలు దెబ్బతీయడం మంచిది కాదన్నారు. భారతదేశంలో హిందువులకు రక్షణ కరువైందన్నారు.

## పాకల గ్రామంలో పిడుగులతో.. భయం భయం!



సింగరాయకొండ, (శుభోదయం న్యూస్ ): ఉరుములతో కూడిన వర్షాలకు పాకల గ్రామ ప్రజలు భయాందోళన చెందుతోన్నారు. తుఫాన్ కారణంగా గత నాలుగు రోజులుగా కురుస్తోన్న వర్షాలకు పలుచోట్ల పిడుగులు పడ్డాయి. శుక్రవారం కురిసిన వర్షానికి మండల పరిధిలోని పాకల మార్కెట్ సెంటర్ లో ఓ నివాసంపై పిడుగు పడగా.. బుధవారం రోజు జాలమ్మ తల్లి దేవస్థానం పై పిడుగుపడి విగ్రహం ధ్వంసం అయింది. ఇలా గత మూడు రోజులలో రెండుసార్లు ఒకే గ్రామంలో పిడుగులు పడుతుండడంతో గ్రామ ప్రజలు భయాందోళనకు గురౌతున్నారు. అధికారులు ఉరుములతో కూడిన వర్షాలకు ప్రజలు సురక్షిత ప్రాంతాలలో ఉండాలని సూచించారు.

# మెగా ఉద్యోగ మేళాలో 862మందికి ఉద్యోగాలు : పత్తిపాటి





చిలకలూరిపేట, పాలపర్తి శ్రీనివాసరావు(శుభోదయం న్యూస్ ):చిలకలూరిపేట యువత, నిరుద్యోగుల కోసం నిర్వహించిన మెగా జాబ్ మేళాకు విశేష స్పందన వచ్చిందని, 862మందికి ఉద్యోగాలు లభించాయని ప్రకటించారు ప్రత్తిపాటి పుల్లారావు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తొలిసారి పెద్ద ఎత్తున నిర్వహించిన ఈ కార్యక్రమంలో మొత్తం 2,427 మంది రిజిస్ట్రేషన్ చేసుకున్నారన్నారు. వారిలో 472 మంది నేరుగా ఎంపికయ్యారని, మరో 390 మందిని షార్ట్ లిస్ట్ చేశారన్నారు. మొత్తం మీద రిజిస్ట్రేషన్ చేసుకున్న వారిలో దాదాపు 30 శాతం మంది ఎంపికయ్యారని చెప్పడానికి చాలా సంతోషంగా ఉందన్నారాయన. చిలకలూరిపేటలోని ప్రత్తిపాటి గార్డెన్స్‌లో శనివారం ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు ఆధ్వర్యంలో ఉద్యోగ మేళా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నిరుద్యోగులు, యువత నుంచి విశేష స్పందన లభించింది. టెక్ మహీంద్ర, టెలీపర్ఫామెన్స్, సదర్లాండ్, యాక్సిస్ ఎన్ఐఐటీ, టాటా స్ట్రైవ్, రిలయన్స్ జియో ఇన్ఫోకామ్ లిమిటెడ్, టాటా ట్రెంట్ లిమిటెడ్, పేటీఎం, ఎస్‌డీపీ గ్లోబల్ సర్వీసెస్, టీమ్ లీజ్ సర్వీసెస్, హీరో(ఎంఎంఎస్), డైకిన్, హెటిరో ల్యాబ్స్ లిమిటెడ్, ఎస్‌బీఐ లైఫ్ ఇన్సూరెన్స్, ఎంపవర్‌మెంట్ సర్వీసెస్, ఫోన్‌పే, అపోలో ఫార్మాసీస్ లిమిటెడ్, మెడ్‌ప్లస్, ముత్తూట్ గ్రూప్, ఎంఆర్ఎఫ్ టైర్స్ సహా మొత్తం 36 సంస్థలు పాల్గొన్నాయి. ఈ సందర్భంగా స్పాట్‌లోనే ఎంపికైన 472 మందికి ఎమ్మెల్యే ప్రత్తిపాటి నియామక పత్రాలు అందజేశారు. మొత్తంగా ఉద్యోగ మేళాలో కొలువులు సాధించిన అందరికీ అభినందలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో చదువులు లేనివారు ఎంతో ఉన్నతస్థాయికి చేరారని, ఆంగ్ల భాషపై పట్టులేనివారు కూడా శిక్షణ తీసుకుంటే ఉద్యోగం సాధించడం సులభమని సూచించారు. ఇప్పుడు మొబైల్‌లోనే ఎన్నో భాషలు నేర్చుకునే అవకాశం ఉందన్నారు. ఈ సానుకూలాంశాలను యువత వినియోగించుకోవాలని సూచించారు. ఈ ఐదేళ్లలో మొత్తం 20 లక్షలమందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని కూటమి ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందన్నారాయన. అలానే ఇంటికో పారిశ్రామికవేత్తను తయారుచేసేందుకు విధానాలు తీసుకొస్తున్నట్లు సీఎం చంద్రబాబు చాలా స్పష్టంగా చెప్పారన్నారు. ఇదే సమయం లో ఉద్యోగ మేళాలో ఎంపికకాని వారి కోసం ప్రధానమంత్రి ఉపాధి కల్పన కార్యక్రమం (పీఎంఈజీపీ) కింద రుణ మేళాలు పెట్టి రూ.10 లక్షల నుంచి రూ.40 లక్షల వరకు 2 శాతం వడ్డీ, 30 శాతం రాయితీపై అందిస్తామన్నారు. పీఎంఈజీపీ కింద 12 పథకాలు ఉన్నాయని, నిరుద్యో గులు వాటిల్లో దేన్ని ఎంచుకున్నా సెక్యూరిటీ లేకుండా రూ.10 లక్షలు, సెక్యూరిటీతో రూ.40 లక్షల వరకు రుణాలు ఇస్తున్నారన్నారు. ఇంటికో పారిశ్రామికవేత్త పథకంలో భాగంగా ప్రతి నియోజక వర్గంలో పారిశ్రామిక పార్కు పెట్టమని ముఖ్యమంత్రి చెప్పారన్నారు. ఆ పార్కుకు స్థానిక ఎమ్మెల్యేనే ఛైర్మన్‌గా ఉండాలని స్పష్టం చేశారన్నారు. పీఎంఈజీపీ కింద రుణాలు తీసుకుని ఈ పారిశ్రామిక పార్కుల్లో వ్యాపారాలు నడుపుకోవచ్చన్నారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలు, రుణాల సాయంతో యువత పట్టుదలతో కష్టపడి ఎంచుకున్న రంగాల్లో రాణించాలని అన్నారు.

## దుద్దేబండలో మహర్షి వాల్మీకి విగ్రహావిష్కరణ పాల్గొన్న మంత్రి సవితమ్మ భర్త వెంకటేశ్వరరావు



శ్రీ సత్య సాయి జిల్లా బ్యూరో (శుభోదయం న్యూస్): శ్రీ సత్య సాయి జిల్లా పెనుకొండ మండల పరిధిలోని దుద్దెబండ గ్రామంలో శనివారం వాల్మీకి మహర్షి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో వాల్మీకి సంఘం నాయకులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ భర్త వెంకటేశ్వరరావు పాల్గొని వాల్మీకి విగ్రహానికి వాల్మీకి సంఘం నాయకులు,టిడిపి నాయకులతో కలిసి వాల్మీకి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కార్యక్రమం నిర్వాహకులు వాల్మీకి రామకృష్ణ, వాల్మీకి సంఘం నాయకులు మంత్రి సవితమ్మ భర్త వెంకటేశ్వరరావును, టిడిపి నాయకులు,వాల్మీకి




సంఘం నాయకులకు పూలమాలలు వేసి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు గుట్టురు సూర్యనారాయణ,మాధవ నాయుడు, టిడిపి పట్టణ కన్వీనర్ శ్రీరాములు, మండల కన్వీనర్ సిద్దయ్య, నరహరి, మాజీ జెడ్పిటిసి మునిమడుగు చిన్న వెంకటరాముడు, సోమందేపల్లి వాల్మీకి నీరుగంటి చంద్రశేఖర్ , మాజీ జెడ్పిటిసి రాంపురం శ్రీనివాసులు, వైశాలి శివ, మాజీ సింగల్ విండో ప్రెసిడెంట్ లక్ష్మీనారాయణరెడ్డి, టిడిపి పట్టణ మహిళా అధ్యక్షురాలు రమణమ్మ,లక్ష్మీదేవి, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఏపీలో స్కూళ్లకు రూ.100 కోట్ల నిధులు విడుదల : లోకేశ్



ఏపీ స్టేట్ బ్యూరో, కోటేశ్వరరావు, (శుభోదయం న్యూస్) అమరావతి : ఏపీలో సమస్యల వలయాలుగా మారిన స్కూళ్ల నిర్వహణ కోసం రూ.100 కోట్లు విడుదల చేసినట్లు మంత్రి లోకేశ్ వెల్లడించారు. 2024-25 సంవత్సరానికి 855 పీఎంశ్రీ స్కూళ్లకు ?కేజీబీవీలకు ?35.16, మండల రిసోర్స్ కేంద్రాలకు ?8.82, మిగతా స్కూళ్లకు ?51. 90 నిధులు ఇచ్చారు.సుద్దముక్కలు, డస్టర్స్, చార్టులు, విద్యా సామాగ్రి,రిజిస్టర్లు, రికార్డులు, క్రీడా సామాగ్రి, ఇంటర్నెట్,తాగునీటి కోసం ఈ నిధులను యాజమాన్యం వాడాలని మంత్రి నారా లోకేశ్ తెలిపారు.

## ఇంటర్మీడియట్ పరీక్షల ఫీజు షెడ్యూల్ విడుదల




ఏపీ స్టేట్ బ్యూరో, కోటేశ్వరరావు (శుభోదయం న్యూస్) అమరావతి, అక్టోబర్ 19: ఏపీలో ఇంటర్ విద్యా అభ్యసిస్తున్న విద్యార్థులకు పరీక్ష ఫీజు చెల్లింపునకు ఉన్నంత విద్యాశాఖ ఈరోజు షెడ్యూల్ విడుదల చేసింది,మార్చి - 2025లో పరీక్షలు రాయనున్న ఫస్ట్, సెకండ్ ఇయర్ విద్యార్థులు ఈనెల 21 నుంచి నవంబర్ 11వ తేదీ వరకు ఆలస్య రుసుం లేకుండా ఫీజు చెల్లించవచ్చు ని ఇంటర్ విద్యామండలి కార్యదర్శి కృతికా శుక్లా తెలిపారు. రూ.1000 ఆలస్య రుసుంతో నవంబర్ 20వ తేదీ వరకు అవకాశం కల్పించామని పేర్కొన్నారు. ఇకపై గడువు అవకాశం ఉండదని అన్ని కళాశాలల ప్రిన్సిపల్స్‌కు సూచిం చామని వివరించారు. ఇంటర్ పరీక్షలు ప్రైవేటుగా రాయదలిచిన విద్యార్థు లకు అటెండెన్స్ మినహా యిస్తున్నట్లు తెలిపారు. ఇందుకోసం వచ్చే నెల 15వ తేదీ వరకు రూ. 1500, నవంబర్ 30 వరకు పెనాల్టీతో రూ. 500 ఫీజు చెల్లించవచ్చని తెలిపారు.

## నాగిరెడ్డిపేట్ ప్రభుత్వ జూనియర్ కళాశాలను తనిఖీ చేసిన ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్ మోహన్



కామారెడ్డి జిల్లా ప్రతినిధి - పోచయ్య (శుభోదయం న్యూస్ ): నాగిరెడ్డి పేట్ లోని జూనియర్ కళాశాలలో ఉన్నటువంటి మౌలిక వసతుల పట్ల ఎమ్మెల్యే మదన్ మోహన్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. కొన్ని రోజుల క్రితం కళాశాలలో ఫర్నిచర్ కంప్యూటర్ మిగతా వస్తువుల నిమిత్తం ఎనిమిది లక్షలు విత్తనా సొంత నిధులు మంజూరు చేశానని తెలిపారు. గెస్ట్ ఫ్యాకల్టీ ద్వారా విద్యార్థులకు ఇబ్బంది కాకుండా కొత్తగా ఉపాధ్యాయులను నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వానికి లేఖ రాస్తామన్నారు. ఏ ఒక్క విద్యార్థి ఇబ్బంది పడకుండా అన్ని వస్తువులు సరిపడా ఉపాధ్యాయులను నియమిస్తామని తెలిపారు. వస్త్రాలు మెరుగుపరచాలని జిల్లా నోడల్ అధికారికి చరవాణి ద్వారా తెలిపారు.అనంతరం అక్కడి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో హ్యాండ్ బాల్ టోర్నమెంట్లో గెలుపొందిన విద్యార్థినిని సన్మానించారు.

## శాంతి భద్రతపై ప్రత్యేక దృష్టిని సారిస్తాను నూతన రూరల్ ఎస్సై శ్రీనివాసులు




ధర్మవరం, నియోజకవర్గం ఇంచార్జ్ - గోవర్ధన్ రెడ్డి (శుభోదయం న్యూస్): మండలంలోని గ్రామాలలో శాంతి భద్రతలపై దృష్టిని సారిస్తానని నూతన రూరల్ ఎస్సై శ్రీనివాసులు తెలిపారు. ఈ సందర్భంగా వారు శనివారం ధర్మవరం రూరల్ పోలీస్ స్టేషన్లో ఎస్సైగా బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఉన్న ఎస్ఐ నరేంద్ర రొద్దం మండలానికి బదిలీపై వెళ్లారు. అప్పటినుంచి ఎస్ఐ పోస్టు ఖాళీగా ఉండడంతో, స్టేషన్లో పలు ఇబ్బందులను ఎదుర్కొనేవారు. దీంతో ఉన్నతాధికారులు గుర్తించి, బత్తలపల్లి లో ఎస్ఐగా విధులు నిర్వర్తిస్తున్న ఎస్ఐ శ్రీనివాసులు ధర్మవరం రూరల్ కు ఎస్సైగా బదిలీగా వేశారు. అనంతరం ఎస్సై శ్రీనివాసులు మాట్లాడుతూ గ్రామాలలో చట్టపరంగా జీవించేలా అన్ని చర్యలు తీసుకుంటానని, చట్టంపై అవగాహన ప్రజలకు కల్పిస్తానని తెలిపారు. శాంతి భద్రతల విషయంలో ప్రత్యేక శ్రద్ధను కనపరుస్తానని, ఫ్యాక్షన్ గ్రామాలపై తప్పక నిఘా ఉంచడం జరుగుతుందని, ఇసుక అక్రమ రవాణా, పేకాట, మట్కా లాంటి సాంఘిక దురాచారాలపై టీమ్ ను ఏర్పాటు చేస్తానని తెలిపారు. గ్రామ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని, శాంతి భద్రతలకు ఎవరైనా విఘాతం కలిగిస్తే సహించేది లేదని వారు స్పష్టం చేశారు. గ్రామ సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకొని తగు న్యాయం చేకూర్చుతానని తెలిపారు. తదుపరి రూరల్ పోలీస్ స్టేషన్ సిబ్బంది నూతన ఎస్సై శ్రీనివాసులకు బొకేలు, పూలమాలలు ఇస్తూ, అభినందన శుభాకాంక్షలు ఘనంగా సత్కరించారు.

## ఎల్లారెడ్డి కేజీబీవీలో అదనపు తరగతి గదుల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్




కామారెడ్డి జిల్లా ప్రతినిధి పోచయ్య (శుభోదయం న్యూస్ ): ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో కేజీబివి లో 3.25 కోట్ల తో అదనపు తరగతి గదుల నిర్మాణాన్ని చేపడుతున్నామన్నారు. నియోజకవర్గం లో విద్యార్థులకు ప్రతి పాఠశాలలో అన్నీ మౌలిక వసతులు ఏర్పాటు చేస్తున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నియోజకవర్గానికి ఒక ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ కాంప్లెక్స్ ను నిర్మిస్తుంది. అని దానికి కూడా త్వరలోనే శంకుస్థాపన చేస్తామన్నారు. విద్యార్థులకు విద్యా, క్రీడా రంగాలలో తగిన ప్రోత్సహన్నిస్తామన్నారు.

## బీసీ మహిళా నాయకురాలు జయశ్రీకి ఎమ్మెల్సీ పదవి ఇవ్వాలి
### బీసీ సంక్షేమ సంఘం నాయకులు



ధర్మవరం, నియోజకవర్గం ఇంచార్జ్ – గోవర్ధన్ రెడ్డి (శుభోదయం న్యూస్): పట్టణంలోని మారుతీ రాఘవేంద్ర స్వామి కళ్యాణ మండపం లో శనివారం జరగాల్సిన చేనేత ఆత్మీయ సమావేశం కొన్ని అనివార్య కారణాల వలన రద్దు కావడం అన్న సమాచారం పట్ల చింతిస్తున్నామని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నామాల శంకరయ్య పట్టణ అధ్యక్షులు బండి వెంకటేష్ తెలిపారు. ఈ సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడుతూ భవిష్యత్తులో బీసీల అభివృద్ధి జరగాలి అంటే పట్టణంలోని సీనియర్ బిసి మహిళా నాయకురాలు అయిన జయశ్రీ కి ఎమ్మెల్సీ పదవి ఇవ్వాలని తాము ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ని కోరడం జరుగుతున్నదని తెలిపారు. జయశ్రీ చేనేత పరిశ్రమలో ఎన్నో సేవలను కొనసాగించారని, జాతీయ చేనేత సంఘం నాయకురాలిగా సేవలు అందించి మంచి గుర్తింపు పొందడం జరిగిందని తెలిపారు. కావున ధర్మారం ఎమ్మెల్యే, ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ కూడా జయశ్రీ కి ఎమ్మెల్సీ పదవి వచ్చేలా కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రవి, ప్రధాన కార్యదర్శి జంగమన్న, సహాయ కార్యదర్శి బెల్లం తిరుపాలు, కోశాధికారి కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీ
## యస్సి మోర్చా సభ్యత్వ నమోదు సమీక్షా సమావేశం
### బిజెపి 18 కోట్ల సభ్యత్వంతో అగ్రగామి పార్టీ సత్య కుమార్ యాదవ్




ధర్మవరం, నియోజకవర్గ ఇంచార్జ్ – గోవర్ధన్ రెడ్డి (శుభోదయం న్యూస్):శనివారం ధర్మవరం ఎన్డీఏ కార్యాలయంలో నిర్వహించిన భారతీయ జనతా పార్టీ యస్సి మోర్చా సత్యసాయి జిల్లా సభ్యత్వ నమోదు సమీక్షా సమావేశంలో పాల్గొన్న ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా యస్సి మోర్చా జాతీయ అధ్యక్షులు లాల్ సింగ్ ఆర్య, అలాగే యస్సి మోర్చా రాష్ట్ర అధ్యక్షులు గుడిసె దేవానంద్ హాజరయ్యారు ఈ సందర్భంగా మంత్రి సత్య కుమార్ యాదవ్ మాట్లాడుతూ ప్రతి మూడు సంవత్సరాలకు ఒక సారి సభ్యత్వం చేపట్టడం జరుగుతుంది అని అన్నారు. బిజెపి 18 కోట్ల సభ్యత్వం తో దేశంలోనే అతిపెద్ద పార్టీ అని అన్నారు. అలాగే దేశ అభివృద్ధికి మోడీ ప్రభుత్వం, రాష్ట్ర అభివృద్ధి కొరకు చంద్రబాబు నాయుడు మరీ ముఖ్యంగా ధర్మవరం అభివృద్ధికి మన ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టే పథకాలు, కార్యక్రమాలను ప్రజలకు చేరే విధంగా చేస్తామని పేర్కొన్న మంత్రి సత్తి కుమార్ యాదవ్. ఈ కార్యక్రమంలో అనంతపురం జిల్లా బిజెపి అధ్యక్షులు సంధి రెడ్డి శ్రీనివాసులు, సత్యసాయి జిల్లా అధ్యక్షులు జిఎం శేఖర్, సాకే.ఓబిలేసు, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు జింకా చంద్రశేఖర్,చంద్ర,గిర్రాజు నగేష్, డోలా రాజారెడ్డి,కొండమీద రాయుడు, తాడిమర్రి బిజెపి మండల కన్వీనర్ గోపాల్ రెడ్డి, డి.చర్లోపల్లి నారాయణ స్వామి, భక్తవస్థలం, నబిరసూల్, తదితరులు పాల్గొన్నారు.

## సిమెంట్ రోడ్డు నిర్మాణానికై
## డాక్టర్ ఉగ్రకు వినతి పత్రాన్ని అందజేసిన కావేరి రసూల్



ప్రకాశం జిల్లా బ్యూరో – చంద్ర (శుభోదయం న్యూస్): కనిగిరి నియోజకవర్గం పామూరు పట్టణంలోని షాదీఖానా ప్రాంతంలో పలు వీధులకు సిమెంట్ రోడ్డు మరియు విద్యుత్ సౌకర్యం కల్పించాలని కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డికి వినతి పత్రాన్ని అందజేసిన టిడిపి యువ నాయకులు కావేరి రసూల్. ఈ కార్యక్రమంలో ఆర్ఆర్ రఫీ పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## ధర్మవరం నియోజకవర్గంలో అభివృద్ధి పట్ల ఆశలు
### పల్లె పండుగలో మంత్రి సత్యకుమార్, పరిటాల శ్రీరామ్ ప్రసంగాలు



ధర్మవరం, నియోజకవర్గ%శీ% ఇంచార్ – గోవర్ధన్ రెడ్డి (శుభోదయం న్యూస్) : శ్రీ సత్య సాయి జిల్లా ధర్మవరం నియోజకవర్గం బత్తలపల్లి మండలం మాల్యవంతం గ్రామంలో రాష్ట్రంలో అభివృద్ధి కోసం గత ఐదేళ్ళుగా ఎదురైన ప్రతికూలతలు ఇప్పుడు అధిగమిస్తున్నాయని టీడీపీ ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్ అన్నారు. బత్తలపల్లి మండలం మాల్యవంతం గ్రామంలో జరిగిన పల్లె పండుగ కార్యక్రమంలో ఆయన మంత్రి సత్యకుమార్ తో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ, గతంలో రోడ్ల స్థితి కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఇప్పుడు కూటమి ప్రభుత్వం వచ్చాక మార్పులు వస్తున్నాయని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చొరవతో 30,000 పనులకు శ్రీకారం చుట్టబడిందని చెప్పారు.మంత్రి సత్యకుమార్ మాట్లాడుతూ, ఏపీ మాత్రమే పల్లె పండుగలు నిర్వహించడం ప్రత్యేకం, ఇది గ్రామాలకు నిజమైన పండుగగా మారిందని వెల్లడించారు. 39 రోజుల్లో ఇక్కడి ప్రజలు తనను గెలిపించి, అభివృద్ధి చేసేందుకు ఆయన పాటిస్తున్న సంకల్పం గుర్తు చేశారు.గ్రామాల అభివృద్ధి ద్వారా దేశ అభివృద్ధి సాధ్యమవుతుందని ఎటువంటి అడ్డంకులు లేవని సమాయికంగా అభిప్రాయపడ్డారు.

## అనారోగ్యంతో దళిత దుర్గేమ్మ మృతి
### కుటుంబాన్ని పరామర్శించిన బహుజన చైతన్య వేదిక
### ఆర్థిక సహాయం అందించిన బిసివి అధ్యక్షులు శివరామకృష్ణ




శ్రీసత్యసాయి జిల్లా బ్యూరో పోతులయ్య (శుభోదయం న్యూస్) : శ్రీ సత్య సాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గం రొద్దం మండలం రెడ్డిపల్లి గ్రామం దళిత కాలనీ కి చెందిన హరిజన నరసింహులు భార్య దుర్గేమ్మ గత మూడు రోజుల క్రితం క్యాన్సర్ తో బాధ పడుతూ మృతి చెందారు.ఆ కుటుంబ పెద్దదిక్కు అయిన మృతురాలు భర్త నరసింహులు కూడా గోడ కూలి కాలు విరిగి మంచం నకు పరిమితమై తన భార్య శవం నకు దహన సంస్కారం నకు డబ్బులు లేక ఆపన్న హస్తం కోసం ఎదురు చూస్తుండడంతో బహుజన చైతన్య వేదిక టీం సభ్యులు తమ వాట్సప్ గ్రూపులో దీనస్థితిని తెలియ పరిచి వీరి కుటుంబంనకు ఆర్థిక సహాయం చేయాలని తెలపడంతో అనేకమంది స్పందించి ఆర్థిక చేయూత నిచ్చి వారందరికీ కృతజ్ఞతలు తెలుపడం జరిగింది. శనివారం రోజున చైతన్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు హైకోర్టు న్యాయవాది శివరామకృష్ణ బహుజన చైతన్య




వేదిక బృందంతో రెడ్డిపల్లి గ్రామం దళిత వాడకు వెళ్లి దుర్గేమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించి, ఆర్థిక సహాయం ఈ కార్యక్రమంలో బహుజన చైతన్య వేదిక గౌరవ అధ్యక్షులు రొద్దం బాబుప్రసాద్ ,స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ బిసిగానీపల్లి రామాంజినప్ప, ఉపాధ్యక్షులు చల్లాపల్లి ఈశ్వర్. పెనుకొండ కోఆర్డినేటర్ పైడేటి రామదాసు,గౌరవ సభ్యులు పైడేటి గంగాధరప్ప,దొడగట్ట గోపాల్ , హిందూపూర్ సుధీర్, దొడగట్ట దుగ్గెప్ప,రెడ్డిపల్లి నారాయణప్ప,రొద్దం యఫ్. పి. షాప్ డీలర్ల అసోసియేషన్ అధ్యక్షులు సిద్దన్న, లైబ్రరీ యన్ నాగరాజు, తదితరుల తో వెళ్లి పరామర్శించారు. భవిష్యత్ లో కుటుంబం నకు అన్ని విధాలా అండగా ఉంటామని భరోసా ఇచ్చి ధైర్యం ఇచ్చారు. అనంతపురం సత్యసాయి జిల్లా లలో అనేక రకాల సేవలు అందిస్తున్న ఆర్డిటి సంస్థ వారితో మాట్లాడి పిల్లలు చదువు విషయంలో నరసింహులు ఆరోగ్య విషయంలో సహకారం అందే విధంగా మాట్లాడుతామని వారి కుటుంబానికి ధైర్యం ఇచ్చారు.

## వడ్ల కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి
### స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్



కామారెడ్డి జిల్లా ప్రతినిధి పోచయ్య (శుభోదయం న్యూస్ ): నాగిరెడ్డి పేట్ మండలంలోని తాండూర్ సొసైటీ పరిధిలోని ధర్మారెడ్డి గ్రామంలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే మదన్ మోహన్ ఎల్లారెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ గారితో కలిసి ప్రారంభించారు.వడ్ల కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకుని ప్రభుత్వ మద్దతు ధరలు పొందాలని రైతులకు సూచించారు.వడ్ల కొనుగోలు కేంద్రాల్లో అవకతవకలు లేకుండా రైతులకు మోసం జరగకుండా తూకం వేయాలని అన్నారు. రాబోయే రోజుల్లో ప్యాడి క్లీనింగ్ మిషన్ లు కొనుగోలు చేసి రైతులకు ఆసరా గా నిలుస్తామన్నారు. కొనుగోలు కేంద్రాలలో ఎవరైనా అక్రమ వసూళ్లకు పాల్పడితే ఎమ్మెల్యే గారి దృష్టికి తీసుకురావాలని తెలిపారు. రైతులను ఇబ్బంది పెట్టే కార్యక్రమాలు చేస్తే సహించేది లేదు అని ఎమ్మెల్యే మదన్ మోహన్ స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. రైతులు సంతోషంగా ఉంటే గ్రామాలు, రాష్ట్రాలు, మన దేశం సుభిక్షంగా ఉంటుంది అని అన్నారు. రైతులను ఇబ్బంది పెట్టిన వారిపైనా చట్టబద్ధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఎమ్మెల్యే మదన్ మోహన్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత వెంకట్ రామ్ రెడ్డి, తాండూర్ సొసైటీ ఛైర్మన్, ఎల్లారెడ్డి ఏఎం సి డైరెక్టర్లు నాగిరెడ్డి పెట్ మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ నాయకులు, గ్రామా కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## విమానాలకు బాంబు
## బెదిరింపుల వేళ.. ఎయిర్‌లైన్స్ సీఈఓలతో భేటీ..!

ఇంటర్నెట్ డెస్క్: దేశీయంగా నడిచే, విదేశాలకు వెళ్లే పలు విమానాలకు బాంబు బెదిరింపులు వాచ్చరికలు రావడం కలకలం సృష్టిస్తోంది. వారం రోజుల వ్యవధిలోనే 70 విమానాలకు బాంబు బెదిరింపులు రావడం పట్ల ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి.ఈ నేపథ్యంలోనే 'బ్యూరో ఆఫ్ సివిల్ ఏవియేషన్ సెక్యూరిటీ' (బీసీఏఎస్) అప్రమత్తమైంది. భారత్‌లోనే విమానయాన సంస్థల సీఈఓలతో భేటీకి సిద్ధమైందిదిల్లీలో రాజీవ్ గాంధీ భవన్‌లోని పౌర విమానయాన మంత్రిత్వ శాఖ కార్యాలయంలో సీఈఓలతో సమావేశమైనట్లు తెలుస్తోంది. బాంబు బెదిరింపులు ఆందోళన కలిగిస్తున్న వేళ.. ప్రయాణికులకు అసౌకర్యం, క్యారియర్‌లకు నష్టం కలగకుండా ఈ సమస్యను పరిష్కరించడానికి కృషి చేయాలని సీఈఓలకు పిలుపునిచ్చింది. అందుకోసం స్టాండర్డ్ ఆపరేటింగ్ విధానాన్ని (ఎస్‌ఓపీ) అనుసరించాలని కోరినట్లు సంబంధిత అధికారులు తెలిపారు. బెదిరింపులు, వాటి పట్ల తీసుకుంటున్న చర్యల గురించి తెలియజేయాలని కోరింది." 24 గంటల వ్యవధిలో.. 20కి పైగా విమానాలకు బాంబు బెదిరింపులు"కాగా.. గత వారం రోజులుగా 70కి పైగా విమానాలకు బాంబు బెదిరింపులు వచ్చిన సంగతి తెలిసిందే. ఈ ఒక్క రోజులోనే 30కి పైగా విమానాలకు బెదిరింపులు రావడం కలకలం రేపుతోంది. దీనిపై ఇప్పటివరకు జరిపిన విచారణలో.. బెదిరింపులు వచ్చిన ఐపీ అడ్రస్‌లు లండన్, జర్మనీ, కెనడా, అమెరికా నుంచి వచ్చినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే అప్రమత్తమైన అధికారులు ఎయిర్‌లైన్స్ సీఈఓలతో తాజాగా సమావేశం నిర్వహించారు. ప్రయాణికుల భద్రత పట్ల మార్గదర్శకాలను జారీ చేసినట్లు తెలుస్తోంది.

## మియాపూర్ మెట్రో స్టేషన్ వద్ద
## రన్నింగ్ కారులో మంటలు.. తప్పిన ప్రమాదం



హైదరాబాద్: భాగ్యనరంలోనిమియాపూర్ మెట్రో స్టేషన్ వద్ద కారులో మంటలు ఒక్కసారిగా చెలరేగాయి. మెట్రో స్టేషన్ కిందనే అగ్నిప్రమాదం జరిగింది. డ్రైవర్ అప్రమత్తతతో పెను ప్రమాదం తప్పింది.మంటల్లో పూర్తిగా కారు దగ్ధమైంది. ఘటన స్థలికి చేరుకుని అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపు చేశారు. ముంబై, హైదరాబాద్ హైవేపై అగ్నిప్రమాదం జరగడంతో భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. మియాపూర్ నుంచి కూకట్‌పల్లి వరకు కిలో మీటర్ల మేర ట్రాఫిక్ నిలిచిపోయింది.

### ఖమ్మం జిల్లాలో కారులో మంటలు

ఖమ్మం జిల్లా: మరోవైపు.. ఖమ్మం నగరం లోని వైరా రోడ్డులో కారులో మంటలు వ్యాపించాయి.. మంటలు చెలరేగటంతో జనం పరుగులు తీశారు. కారు పక్కనే విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఉండటంతో స్థానికులు ఆందోళనకు గురయ్యారు.

### పంజాగుట్ట వద్ద కారు బీభత్సం...

మరోవైపు... నగరంలోని పంజాగుట్టలో జరిగిన రోడ్డు ప్రమాదంతో ప్రజలు భయభ్రాంతులకు గురయ్యారు. శనివారం ఓ కారు పంజాగుట్ట వద్ద బీభత్సం సృష్టించింది. అతివేగంగా దూసుకొచ్చిన కారు అదుపుతప్పి పల్టీలు కొట్టింది. ఈ ఘటనలో కారులోని వ్యక్తులు తీవ్రంగా గాయపడ్డారు.పంజాగుట్ట ప్రజాభవన్ పక్కన ఈ ప్రమాదం చోటు చేసుకుంది. ఈరోజు ఓ కారు పంజాగుట్ట వైపునకు వస్తుండగా అనుకోని ప్రమాదం జరిగింది. కారులో ఉన్న వ్యక్తి అతివేగంతో కారును నడిపించాడు. ఈ క్రమంలో పంజాగుట్ట వద్దకు రాగానే కారు అదుపుతప్పింది. మితిమీరిన వేగంతో వాహనం దూసుకురావడంతో అదుపుతప్పి పల్టీలు కొట్టింది. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న యువకులకు తీవ్ర గాయాలయ్యాయి. కారు వచ్చిన వేగానికి చుట్టుపక్కల వాహనదారులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. ఒక్కసారిగా కారు పల్టీలు కొట్టడంతో వాహనదారులు భయపడిపోయారు. వెంటనే చుట్టుపక్కల వారు అక్కడకు చేరుకుని పోలీసులకు సమాచారం అందించారు.ట్రాఫిక్ పోలీసులు అక్కడకు చేరుకుని కారులో ఇరుక్కున్న యువకులను బయటకు తీశారు. చికిత్స నిమిత్తం వారిని ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ఉదయమే ఈ ప్రమాదం జరగడంతో ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. వెంటనే పోలీసులు ట్రాఫిక్‌ను క్లియర్ చేసి.. ప్రమాదానికి గురైన కారు అక్కడి నుంచి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. అయితే ప్రమాదానికి గురైన కారు ఎవరది.. వారు ఎక్కడి నుంచి వస్తున్నారు... మందు సేవించి వాహనం నడుపుతున్నారా అనే కోణంలో పోలీసులు విచారణ చేపట్టారు. కారులో ప్రయాణిస్తున్న వారి వివరాలు తెలియాల్సి ఉంది. కాగా.. అతివేగంగా కారు నడపడంపై ఇటు పోలీసులు.. అటు వాహనదారులు, ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

### జనగామలోనూ...

మరోవైపు.. జనగామలోనూ ఇదే పరిస్థితి నెలకొంది. ఈరోజు ఓ కారు బీభత్సం సృష్టించింది. వేగంగా దూసుకొచ్చిన కారు జనగామ పట్టణంలోని బతుకమ్మ కుంటలోకి దూసుకెళ్లింది. కారు నేర్చుకుంటుండగా అకస్మాత్తుగా అదుపు తప్పి చెరువులోకి దూసుకెళ్లినట్లు తెలుస్తోంది. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు అక్కడకు చేరుకున్నారు. స్థానికుల సాయంతో కారులో ప్రయాణిస్తున్న యువకులు బయటపడ్డారు. ప్రాణాలకు ఎలాంటి ప్రమాదం జరగకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.

## ప్రభ్‌సిమ్రన్ ధనాధన్.. తిలక్ కెప్టెన్ ఇన్నింగ్స్



పాకిస్తాన్- 'ఏ'తో మ్యాచ్‌లో భారత్- 'ఏ' మెరుగైన స్కోరు సాధించింది. నిర్ణీత 20 ఓవర్లలో ఎనిమిది వికెట్ల నష్టానికి 183 పరుగులు చేసింది.

### స్కోర్లు భారత్ 183/8 (20), పాక్ 176/7 (20)

పాకిస్తాన్- 'ఏ'తో మ్యాచ్‌లో భారత్- 'ఏ' మెరుగైన స్కోరు సాధించింది. నిర్ణీత 20 ఓవర్లలో ఎనిమిది వికెట్ల నష్టానికి 183 పరుగులు చేసింది. ఓపెనర్లు అభిషేక్ శర్మ, ప్రభ్‌సిమ్రన్‌సింగ్ శుభారంభం అందించగా.. తిలక్ వర్మ కెప్టెన్ ఇన్నింగ్స్‌లో అలరించాడు.ఏసీసీ మెన్స్ టీ20 ఎమర్జింగ్ టీమ్స్ ఆసియా కప్-2024లో భాగంగా భారత్- పాక్ యువ జట్టు ఒమన్‌లోని అల్ అమెరట్ వేదికగా శనివారం మ్యాచ్ ఆడుతున్నాయి. టాస్ గెలిచిన భారత సారథి తిలక్ వర్మ తొలుత బ్యాటింగ్ ఎంచుకున్నాడు. ఓపెనర్లు అభిషేక్ శర్మ 22 బంతుల్లో ఐదు ఫోర్లు, రెండు సిక్సర్లతో 35 పరుగులు చేయగా.. ప్రభ్‌సిమ్రన్ సింగ్ ధనాధన్ ఇన్నింగ్స్‌తో దుమ్మురేపాడు.

### ప్రభ్‌సిమ్రన్ ధనాధన్.. తిలక్ కెప్టెన్ ఇన్నింగ్స్

కేవలం 19 బంతుల్లోనే 3 ఫోర్లు ,3 సిక్సర్ల సాయంతో 36 పరుగులు సాధించాడు. వన్‌డౌన్‌లో వచ్చిన తిలక్ వర్మ 35 బంతుల్లో 44 పరుగులతో రాణించగా.. నేహల్ వధేరా(22 బంతుల్లో 25) ఫర్వాలేదనిపించాడు. మిగిలిన వాళ్లలో రమణ్‌దీప్ సింగ్(17) ఒక్కడే సింగిల్ డిజిట్ స్కోరు దాటాడు. ఆయుశ్ బదోని(2), నిషాంత్ సంధు(6), అన్షుల్ కాంబోజ్(0), రాహుల్ చహర్(4లి), రసిద్ దార్ సలాం(6లి) కనీసం పోరాట పటిమ ప్రదర్శించలేదు.ఇక పాక్ బౌలర్లలో ఇమ్రాన్, జమాన్ ఖాన్, మిన్హాస్, కాసిం అక్రం ఒక్కో వికెట్ తీయగా.. సూఫియాన్ ముకీమ్ రెండు వికెట్లతో సత్తా చాటాడు. కాగా భారత టాపార్డర్ రాణించిన కారణంగా పాకిస్తాన్‌కు తిలక్ సేన 184 పరుగుల లక్ష్యాన్ని విధించగలిగింది.

### భారత్- 'ఏ' వర్సెస్ పాకిస్తాన్- 'ఏ'ప్లేయింగ్ ఎలెవన్

**ఇండియా**

అభిషేక్ శర్మ, ప్రభ్ సిమ్రాన్ సింగ్(వికెట్ కీపర్), రమణ్‌దీప్ సింగ్, అన్షుల్ కాంబోజ్, తిలక్ వర్మ(కెప్టెన్), ఆయుష్ బదోని, నేహాల్ వధేరా, నిశాంత్ సింధు, రాహుల్ చాహర్, రసిక్ దార్ సలామ్, వైభవ్ అరోరా.

పాకిస్తాన్‌హైదర్ అలీ, మహ్మద్ హారిస్(కెప్టెన్), యాసిర్ ఖాన్, ఒమైర్ యూసుఫ్, ఖాసీం అక్రమ్, అబ్దుల్ సమద్, అరాఫత్ మిన్హాస్, అబ్బాస్ అఫ్రిది, మహ్మద్ ఇమ్రాన్, జమాన్ ఖాన్, సూఫియాన్ ముకీమ్.